


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 11-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 233 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పారిశ్రామిక హబ్‌గా కర్నూలు

- జైరాజ్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- 80 వేల మందికి ఉద్యోగాలు
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



కర్నూలు: జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం (మే 10) కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న ఆయన ఓర్వకల్లు మండలం గుట్టపాడు సమీపంలో జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రూ.3 వేల కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కానుందని, తద్వారా 5 వేల మంది యువతకు ఉపాధి లభించనుందని తెలిపారు. పరిశ్రమల స్థాపనతో కర్నూలు జిల్లా దశ తిరగనుందని ఆయన అన్నారు. కర్నూలు జిల్లాలో నెలకొల్పుతున్న కొత్త పరిశ్రమల వల్ల 80 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని, దాదాపు 88 వేల కోట్ల రూపాయిల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పనున్నారని వెల్లడించారు.

నిన్నటి వరకు రాళ్లు రప్పలతో నిండి ఉన్న ఈ ప్రాంతంలో అద్భుత టౌన్‌షిప్‌ను నిర్మించనున్నామన్నారు. శ్రీసిటీతో సమానంగా అద్భుతమైన పారిశ్రామిక కారిడార్‌గా ఓర్వకల్లును అభివృద్ధి చేస్తామన్నారు. చంద్రబాబు వెంట మంత్రి అఖిలప్రియ, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పారిశ్రామివేత్తలు, మీడియా సమావేశంలో... చంద్రబాబు అసహనానికి గురయ్యారు. శంకుస్థాపనలకే పరిమి తయ్యారంటూ ప్రతిపక్షాలు అరోపిస్తున్నాయి కదా! అని ఓ మీడియా ప్రతినిధి అడగ్గా.. అందుకు తీవ్రంగా స్పందించిన చంద్రబాబు..వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసినట్లు.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబడటం లేదా అని ఎదురు ప్రశ్నించారు. కేసుల మాఫీ కోసం బీజేపీతో కలిసి రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.

## ప్రపంచంలోనే ఎత్తయిన
# యుద్ధక్షేత్రంలో రాష్ట్రపతి



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతి ఎత్తయిన యుద్ధ క్షేత్రమైన సియాచిన్‌ను త్రివిధ దళాల అధిపతి రామ్‌నాథ్ కోవింద్ సందర్శించారు. అబ్దుల్ కలాం తర్వాత సియాచిన్ బేస్ క్యాంప్‌ను సందర్శించిన రెండో రాష్ట్రపతిగా ఆయన రికార్డులకెక్కారు. ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్, లెఫ్టినెంట్ జనరల్ అన్బు తదితరులతో కలిసి గురువారం సియాచిన్‌లో తరువాయి 2లో

# రైతుకు కనీస మద్దతు ధర రావాలి



- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి
- రైతు అభివృద్ధికి కృషి చేసిన అధికారులకు శుభాకాంక్షలు
- కోటి ఎకరాలకు నీళ్లిచ్చి తీరుతా..
- 24 గంటల విద్యుత్ ఇస్తున్నాం
- భూ ప్రక్షాళన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణదే..
- రైతుబంధు పథకావిష్కరణ.. కరీంనగర్‌తో సెంటిమెంట్..
- సీఎం కేసీఆర్

హుజూరాబాద్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా)ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన రైతుబంధు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు చెక్కులు, పాస్‌పుస్తకాలు అందించేందుకు రాత్రింబవళ్లు కృషి చేసిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర రావాలి. కొనబోతే కొరివి.. అమ్మబోతే అడవి అన్న చందంగా ఉండొద్దు. కేంద్రం అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలి. ప్రస్తుతం ఉన్న ధరల్లో నాలుగో తరువాయి 2లో



# ప్రజలు సూచించిన వ్యక్తికే చట్ట సభల్లో అవకాశం

- ప్రజా సమస్యల పరిష్కారానికి రెండు ప్రణాళికలతో ముందుకు
- అభయారణ్య కాంటూరును రీసర్వే చేయిస్తాం



కైకలూరు : కొల్లేరు ప్రజలు సూచించిన వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కేటాయించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రణాళికతో ముందుకెళతామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కృష్ణా జిల్లా పెరికేగూడెంలో ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న వైఎస్ జగన్‌కు కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల కొల్లేరు ప్రాంతీయ వ్యవసాయ తరువాయి 2లో

## జాతీయ జెండా ఏ కులానిదీ, పార్టీది, మతానిది కాదు
# ప్రతీ ఒక్కరిదీ

- భారతీయుడినైన నేను.. అంటూ అందరిచే ప్రతిజ్ఞ
- ప్రపంచంలోనే అతిపెద్ద జెండాను ఆవిష్కరించిన పవన్



హైదరాబాద్: సినీ నటుడు, జనసేనాని పవన్ కల్యాణ్ గురువారం ప్రపంచంలోనే అతిపెద్ద జెండాను ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరణ వేడుకను నిర్వహించారు. ఈ జెండా 122/183 తరువాయి 2లో

# ఏపీ పాలీసెట్-2018 ఫలితాలు వెల్లడి




వార్త 2లో...

# ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

**భారీగా ఎగసి పడుతున్న మంటలు .. 12 అగ్నిమాపక శకటాల ప్రయత్నం**

విజయవాడ: విజయవాడలో తాడిగడప-ఎనికేపాడు రోడ్డులోని కొత్త ఆటోనగర్‌లో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆటోనగర్‌లోని గ్రీజు తయారు చేసే పరిశ్రమలో ఉదయం 11.30 గంటలకు మొదలైన మంటలు సమీపంలోని అన్ని పరిశ్రమలకు వ్యాపించాయి. కూలర్లు తయారు చేసే పరిశ్రమలోని ప్లాస్టిక్ వస్తులకు మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. భారీగా ఎగసి పడుతున్న మంటలను అదుపు చేసేందుకు 12 అగ్నిమాపక శకటాలతో అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తు న్నారు. ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రాణ నష్టం తప్పినప్పటికీ భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పరిసర ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, అగ్నిమాపకశాఖ డీజీ సత్యనారాయణ జాయింట్ సీపీ కాంతిరాణా టాటా, మున్సిపల్ కమిషనర్ నివాస్ ఘటనాస్థలిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తు న్నారు. మంటలు తరువాయి 2లో




# దిగజారుతున్న జిల్లా ఆదాయం

## లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ఆవేదన




విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జీడిడిపి(జిల్లా ఆదాయం) పట్టికలో 2017-18 సంవత్సరపు ఆదాయం 12 స్థానంలో ఉందని ఇలా దిగజారిన వైఖరికి జిల్లా మంత్రి సుజయకృష్ణ రంగారావు, మరియు పార్లమెంటు సభ్యులు అశోక్ గజతిరాజు సమాధానం చెప్పాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. గురువారం తన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. తలసరి ఆదాయంలో 12 వ స్థానం, స్థూల ఆదాయంలో 13వ స్థానానికి జిల్లా దిగజారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2015-16,2016-17 2017-18 లో విజయనగరం జిల్లా తలసరి ఆదాయం , స్థూల ఉత్పత్తి 12,13, రేంకుల్లో కొనసాగుతున్నాయని చివరకి పరిశ్రమలు, సేవారంగాల్లో,వ్యవసాయ అనుబంధ రంగాల్లో కూడా రాష్ట్రంలోనే దిగువన వున్నామని అన్నారు. జిల్లా చాలా అభివృద్ధిచెందుతున్నాదని ముఖ్యమంత్రి నుంచి క్రిందస్థాయి వరకు అందరూ చెబుతున్నారని,గణాంకాలు పరిశీలించి మాట్లాడాలి ఆయన అన్నారు. జీడీడీపి 28.360 కోట్లు రూపాయలు మాత్రమే ఉండటం బాధాకర అంశమని ఆవేదన వ్యక్తం2015-16,2016-17 2017-18 లో విజయనగరం జిల్లా తలసరి ఆదాయం , స్థూలుత్పత్తి 12,13, రేంకుల్లో కొనసాగుతున్నాయని చివరకి పరిశ్రమలు, సేవారంగాల్లో,వ్యవసాయ అనుబంధ రంగాల్లో కూడా రాష్ట్రంలోనే దిగువన వున్నామని అన్నారు. జిల్లా చాలా అభివృద్ధిచెందుతున్నాదని ముఖ్యమంత్రి నుంచి క్రిందస్థాయి వరకు అందరూ చెబుతున్నారని,గణాంకాలు పరిశీలించి మాట్లాడాలి ఆయన అన్నారు. జీడీడీపి 28.360 కోట్లు రూపాయలు మాత్రమే ఉండటం బాధాకర అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సన్యాసిరావు, రాజారావు. శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ఎమ్మెల్సీ కోలగట్ల ప్రత్యేక పూజలు



విజయనగరం : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి టౌన్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, శాంతినగరం, కణపాక యాదవ్ వీధి, పాతబస్టాండ్, అంబటిసత్రం దగ్గర ఉన్న ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్ఆర్‌సిపి టౌన్, మండల పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, నడిపేన శ్రీను, బొద్దాన అప్పారావు, సేవాదళ్ అధ్యక్షులు బాల బ్రహ్మారెడ్డి, బైక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాలకు గడువు పొడిగింపు

### కార్యనిర్వాహక సంచాలకులు ఎం.డి.షంషుద్దీన్

విజయనగరం: రాష్ట్ర మైనారిటీస్ కార్పొరేషన్, క్రిష్టియన్ ఆర్థిక సంస్థ ద్వారా అర్హులైన లబ్ధిదారుల నుండి సబ్సిడీ రుణాలకు ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పొడిగిస్తున్నామని మైనార్టీ ఫైనాన్స్ కార్పరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.డి.షంషుద్దీన్ తెలిపారు. లబ్ధిదారులు జిల్లా నివాసి అయి ఉండాలని, ముస్లిం, క్రైస్తవ, సిక్కులు, బౌద్ధులు, పార్శికులు వర్గానికి చెందినవారై 21 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలని తెలిపారు. తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు ఉండాలని, కనీసం చదవటం, రాయడం రావాలని పేర్కొన్నారు. క్రైస్తవ లబ్ధిదారులు కమ్యూనిటీ సర్టిఫికెట్‌ను తహసిల్దార్ నుంచి పొందాలని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు నేరుగా రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్‌సైజు ఫొటోతో కుల ధృవీకరణ పత్రం, పథకం మంజూరుకు వావలసిన అనుభవం తదితర దృవపత్రాలతో సమీప ఇంటర్‌నెట్ కేంద్రం, లేదాసేవఓబిఎంఎంఎస్.డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎపి ఓబిఎంఎంఎస్.సిజిజి.జిఓటి.ఇన్ వెబ్‌సెట్‌లో ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులు మండలకార్యాలయం, లేదా మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.డి.షంషుద్దీన్ తెలిపారు. అర్హులైన మైనార్టీ లబ్ధిదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు కార్యాలయపు పనివేళల్లో 08922-230250, లేదా 98499 01160 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## వాడవాడల్లో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతోత్సవాలు

విజయనగరం: జిల్లాలో గురువారం పల్లెపల్లెల్లో.. వాడవాడల్లో శ్రీహనుమాన్ జయంతోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామపొలిమేరల వద్ద , ఆలయాల్లో శ్రీ ఆంజనేయస్వామికి భక్తులు సింధూరార్చనలు చేశారు. తమలా పూజలు ఘనంగా నిర్వహిం చారు. విజయనగరం పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో వున్న దాసన్నపేట శ్రీజగన్నాథ స్వామి ఆలయం వద్ద శ్రీదాసాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ఆలయ అర్చకులు ఆరవిల్లి రామాచార్యులు స్వామివారికి ఉదయం స్ప్రభాత సేవ, పంచామృతాభిషేకం, విశేషనాగవల్లి అర్చన నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సువర్చలా కళ్యాణం వైభవంగా జరిగింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులు టెంకాయలు, మధుర పదార్థాలతో నివేదనలు చేశారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె.వి.రమణ, సిబ్బంది భక్తుల తాకిడిని పరిశీలించి బారికేడ్లు ఏర్పాటుచేశారు. భక్తులకుపులిహొర, స్వీట్లు పంపిణీ,మజ్జిగ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పి.టి.సారీషాప్రమోద్ గాత్ర సంగీత కచేరి, వాసాజానకి వీణానాదం, మయూరి నృత్యాలయ బృందంచే శ్రీదేవి నాట్య దర్శకులు ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యాలతో అలరించారు. నాగోజి పేట, కంటోన్మెంట్ , రింగ్‌రోడ్, రాజీవ్‌నగర్ కాలనీ, గెడ్డవీధుల్లో శ్రీఆంజనేయ స్వామి వారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం రామనారాయణంలో హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష, అనిల్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ఉదయం 6 గంటలకు అభయాంజనేయస్వామికి స్నపనము, అభిషేకము, 8 గంటలకు సింధూరము, కనకంబరాలు, లక్ష తమలపాకులతో విశేష అర్చన గావించారు. ఈ వేడుకల్లో ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరాజు, ఎం.వి రమణలతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ***స్వామివారిని దర్శించుకున్న భక్తులు టెంకాయలు, మధుర పదార్థాలతో నివేదనలు చేశారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె.వి.రమణ, సిబ్బంది భక్తుల తాకిడిని పరిశీలించి బారికేడ్లు ఏర్పాటుచేశారు. భక్తులకుపులిహొర, స్వీట్లు పంపిణీ,మజ్జిగ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పి.టి.సారీషాప్రమోద్ గాత్ర సంగీత కచేరి, వాసాజానకి వీణానాదం, మయూరి నృత్యాలయ బృందంచే శ్రీదేవి నాట్య దర్శకులు ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యాలతో అలరించారు. నాగోజిపేట, కంటోన్మెంట్ , రింగ్‌రోడ్, రాజీవ్‌నగర్ కాలనీ, గెడ్డవీధుల్లో శ్రీఆంజనేయ స్వామి వారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.***

### శ్రీ క్షేత్రమ్‌లో హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు

ప్రముఖ భారతీయ తత్త్వదర్శనకేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ హనుమంతునికి స్నపనము, అభిషేకము, అర్చన జరిపారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## 12న స్విమ్మింగ్ పోటీలకు ఎంపికలు

విజయనగరం : కంటోన్మెంట్ డిఎస్ఎ స్విమ్మింగ్ పూల్‌లో ఈనెల 12న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రటకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులకు 27, 28 తేదీల్లో విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ : 9490497117 తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 9 నుంచి 17 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు.

## కన్నుల పండువగా నృత్యోత్సవం



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో గురువారం సాయంత్రం జరిగిన నృత్యోత్సవం కన్నులపండువగా సాగింది. మానస,కె వి ఎస్, మోహనిక, కె. ప్రియాంకల నృత్యదర్శకత్వంలో శ్రీ సాయిలలితా నృత్యకళానికేతన్‌కు చెందిన విద్యార్థులు తమ నృత్యంతో ప్రేక్షకులను అలరించారు. హనుమాన్ చాలీసా నృత్యరూపకంతో పాటు, ఆనంద నర్తన గణపతి, దేవేంద్రమౌళి, కులుకగ నడవగ అమ్మలాలా, కృష్ణం కలయసఖి సుందరం, ఒక పరి ఒక పరి, శంభో శంభో తదితర పాటలకు చిన్నారులు టి.నిత్య, కె.నిఖిత, ఎం.రేణుక, బి.వర్షిణి, పి.తేజస్విని, షగుప్త, జి.చాందిని తదితరులు చక్కగా నర్తించారు.

## ఏపీ పాలీసెట్-2018 ఫలితాలు వెల్లడి

విశాఖపట్నం: రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన పాలిసెట్-2018 పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. విశాఖలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఫలితాలను విడుదల చేశారు. ఏప్రిల్ 12న పాలిసెట్ నిర్వహించగా.. ఫలితాలను రికార్డు సమయంలో విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ పరీక్షను 1,29,412 మంది విద్యార్థులు రాయగా.. 80.19 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు.

టాప్ 10 ర్యాంకర్లు వీరే...

మొదటి ర్యాంక్ - చిట్‌నీడి గీతా సౌజన్య (తూర్పుగోదావరి)
మొదటి ర్యాంక్- కంకటాల శ్రీహర్ష (తూర్పుగోదావరి)
మొదటి ర్యాంక్ - పిల్లి శ్రీకర్ బాబు (పశ్చిమగోదావరి)
నాలుగో ర్యాంక్- కేశారపు సూర్య వెంకట్ (తూర్పుగోదావరి)
ఐదో ర్యాంక్- పాకా అఖిల్ చంద్ (పశ్చిమ గోదావరి)
ఐదో ర్యాంక్- ఆకుల హేమంత్ (పశ్చిమ గోదావరి)
ఐదో ర్యాంక్- మట్టా వేద సంహిత్ (పశ్చిమ గోదావరి)
ఎనిమిదో ర్యాంక్- కాగడాల రాజా (శ్రీకాకుళం జిల్లా)
ఎనిమిదో ర్యాంక్- ఉట్ల సాయి సుస్మితశ్రీ (తూర్పుగోదావరి)
ఎనిమిదో ర్యాంక్- చిలుకూరి విష్ణు తేజారెడ్డి (పశ్చిమగోదావరి)

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
'e' Procurement Tender Notice No.10/2018-19/E.E-IVA/D.B/GVMC, Dt:10-05-2018
01. Number of Works : 4 Nos
02. Value of Works : Rs.11,78,419.00
03. Down Loading Starting Date : 11-05-2018 @ 5.00 PM
04. Down Loading End Date : 18-05-2018 @ 3.00 PM
05. Last date for submission of bids : 18-05-2018 @ 4.00 PM
06. Technical bid Opening Date : 18-05-2018 @ 5.00 PM
Note:For any other details required in respect of above tender notice, please contact E.E-IV before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.
For COMMISSIONER
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ
ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

మొదటి పేజీ తరువాయి

## రైతుకు కనీస మద్దతు ధర రావాలి

వంతు మద్దతు ధర ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. వ్యవసాయం బాగుంటేనే దేశమంతా బాగుంటుందన్నారు. సాగునీరు సమృద్ధిగా వస్తే అద్భుత పంటలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణలో కోటి ఎకరాలకు నీళ్లిచ్చి తీరుతామని స్పష్టం చేశారు.

***కరీంనగర్‌తో సెంటిమెంట్..***

కరీంనగర్ జిల్లా నుంచి ఏ కార్యక్రమం చేపట్టినా వంద శాతం విజయం సాధిస్తున్నాం. ఆనాడు తెలంగాణ ఉద్యమం కూడా కరీనంగర్ నుంచే ప్రారంభించాం. కరీంనగర్ జిల్లా నాకు వ్యక్తిగతంగా సెంటిమెంట్‌తో కూడుకున్నది. రాష్ట్ర సాధన సాధ్యం కాదని చాలామంది శాపనార్థాలు పెట్టారు. కానీ విజయం సాధించాం. కరీంనగర్ నుంచే సివిల్స్‌లో అనుదీప్ ఆలిండియానెంబర్ -1ర్యాంకు సాధించాడు.

సివిల్స్‌లో రాష్ట్రానికి ఏడు టాప్ ర్యాంకులు వచ్చాయి. 24 గంటల విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణే. ఇవాళ రాష్ట్రంలో మోటార్లు కాలిపోయే పరిస్థితి లేదు. కుల, మతాలకు అతీతంగా అద్భుతమైన విద్య అందిస్తున్నాం. వ్యవసాయ రుణాలు మాఫీ చేసుకున్నాం. భూ ప్రక్షాళన చేసిన ఏకైక రాష్ట్రం మనదే. నీటి తీరువా బకాయిలు రద్దు చేస్తున్నాం. మిషన్ భగీరథను చూసి ప్రపంచమంతా అబ్బురపడుతోంది. ఈ పథకాన్ని 20 రాష్ట్రాల వారు చూసి వెళ్లారు. దేశంలో 20శాతం సొంత ఆదాయం కలిగిన రాష్ట్రం మనదే. 2014కు ముందు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త. అగన్వాడీలకు, హోంగార్డులకు అత్యధిక వేతనం ఇస్తున్న రాష్ట్రం కూడా మనదే అని సీఎం స్పష్టం చేశారు.

ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ఉద్యమాల ద్వారా అధికారం చేపట్టి.. ప్రజల హృదయాలు గెలుచుకున్న ఏకైక పార్టీ తెరాస. యావత్ దేశానికి తెలంగాణ కేంద్ర బిందువుగా మారింది. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత్ విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ. రైతు బంధు పథకం ద్వారా రూ.12వేల కోట్ల రూపాయలు రైతులకు అందిస్తున్నాం అని వివరించారు. కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోషి, ఎంపీ వినోద్, రెవెన్యూ కార్యదర్శి తివారీ, వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఏ కులానిదీ, పార్టీది, మతానిది కాదు.. ప్రతీ ఒక్కరిదీ

అడుగుల (22,326 చదరపు అడుగుల) వెడల్పు ఉన్నట్లు జనసేన పార్టీ ట్విటర్ ద్వారా వెల్లడించింది. 1857 మే 10న తొలి స్వాతంత్ర్య పోరాటాన్ని స్మరించుకుంటూ ఈ అతిపెద్ద జెండాను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు.

ఆ కార్యక్రమానికి పవన్ వస్తున్నారని తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో స్టేడియానికి చేరుకున్నారు. దీంతో పోలీసులు భారీగా మోహరించి వారిని అదుపుచేశారు. ఈ సందర్భంగా స్టేజ్‌పై పవన్ మాట్లాడుతూ.. దేశంలోనే అతి పొడవైన జాతీయ జెండాను ఆవిష్కరించడానికి నన్ను పిలిచినందుకు పేరుపేరునా నా నమస్కారాలు. ఈ జెండాలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు, అశోక చక్రం.. ఇవన్నీ మన జాతి సమగ్రతకి, జాతీయ సమైక్యతకు నిదర్శనం. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు మన జాతీయ జెండా ఏ కులానిదీ, పార్టీది, మతానిది కాదు. ప్రతి ఒక్కరిదీ. అన్నారు.

అనంతరం అక్కడికి వచ్చిన అభిమానుల చేత ప్రతిజ్ఞ చేయిస్తూ.. భారతీయుడినైన నేను.. భారతదేశ పౌరుడిగా పుట్టినందుకు గర్వపడుతున్నాను. నా దేశ వారసత్వ సంపదను పరిరక్షిస్తూ.. ప్రకృతికి నష్టం కలిగించకుండా పర్యావరణాన్ని కాపాడుతూ.. అనునిత్యం దేశ ప్రజలకై తపిస్తూ.. దేశ ప్రయోజనాలే ప్రథమ చట్టాలుగా భావిస్తూ.. ఎటువంటి కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలకు తావులేకుండా దేశ ప్రయోజనాలే పరమావిధిగా పాటిస్తానని మన జెండా సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అన్నారు.

## ప్రజలు సూచించిన వ్యక్తికే చట్ట సభల్లో అవకాశం

మత్స్య సంఘాల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సైదు సత్యనారాయణ, బలే ఏసురాజు, నాయకులు ముంగర నరసింహారావు, నబిగారి రాంబాబు కొల్లేరు సమస్యలను వివరించారు. కొల్లేరు కాంటూరు పరిధిని +5 కాంటూరు నుంచి +3 వరకూ కుదిస్తే 23,355 వేల ఎకరాల భూమి మిగులుతుందని ఆయనతో చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ, టీడీపీ నాయకులు కొల్లేరును కుదిస్తామని హామీ ఇచ్చారని జగన్‌కు వివరించారు.

***కేంద్రాన్ని శాసించగల సత్తా మనకొస్తే మరింత సులభతరం***

దేవుడి దయ, మీ అందరి ఆశీర్వాదంతో మన ప్రభుత్వం రాగానే కొల్లేరు సమస్యల పరిష్కారానికి రెండు ప్రణాళికలతో మందుకెళదామని వైఎస్ జగన్ అన్నారు. ముందు మన ప్రభుత్వంలో కొల్లేరు నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన నాయకుడితో కలిసి కొల్లేరు కాంటూరు కుదింపుపై కేంద్రంపై ఒత్తిడి తెద్దామన్నారు.

రెండో ప్రణాళిక ప్రకారం.. అందరూ సమావేశమై నిర్ణయం తీసుకుంటే ఆ దిశగా ముందుకు పోదామన్నారు. కొల్లేరు కాంటూరును రీసర్వే చేసి, రెగ్యులేటర్ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. అవసరమైతే మరో సారి అసెంబ్లీలో కొల్లేరు కుదింపుపై తీర్మానం చేసి కేంద్రానికి పంపుదామన్నారు. కొల్లేరు విషయంలో సుప్రీం కోర్టు, ఇతర అంశాలను అధ్యయనం చేసి ప్రజలకు న్యాయం చేస్తామని జగన్ చెప్పారు.

***జీవో 120 చంద్రబాబుపాలనలో విడుదల..***

కొల్లేరు ఆపరేషన్‌కు కారణమైన జీవో 120 చంద్రబాబు పాలనలోనే విడుదలైందని వైఎస్సార్ కాంగ్రెస్ మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలుసు పార్థసారథి.. జగన్‌కు వివరించారు. వైఎస్ పాలనలో తాను మంత్రిగా ఉన్నప్పుడు సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా సుప్రీం కోర్టు ఆదేశాలతో కొల్లేరు ఆపరేషన్ జరిగిందన్నారు. జిల్లాలో కైకలూరు, మండవల్లి మండలాల్లో అభయారణ్య పరిధిలో లేని భూములను సైతం చంద్రబాబు విడుదల చేసిన జీవోలో కలిపేశారని తెలిపారు.

దీంతో రైతులు నష్టపోవల్సి వచ్చిందన్నారు. వైఎస్సార్ సీపీ పార్లమెంటు సమన్వయకర్త కోటగిరి శ్రీధర్, కైకలూరు పార్టీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు కొల్లేరు ప్రజల సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఇరు జిల్లాల కొల్లేరు సంఘ నాయకులు నబిగారి రాంబాబు, ముంగర గోపాలకృష్ణ, బలే నాగరాజు, సైదు తాతారావు, జయమంగళ సుబ్బారావు, ముంగర సంజీవ్‌కుమార్, ముంగర కొండలరావు, సైదు దుర్గారావు, బలరాం పాల్గొన్నారు.

## ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

మరింత విస్తరించకుండా నివారించగలిగామని డీజీ సత్యనారాయణ తెలిపారు. అగ్నిప్రమాదానికి కారణాలు తెలియరాలేదని, ఘటన జరిగిన ప్రాంతంలో అగ్ని మాపక అనుమతులు లేవని స్పష్టం చేశారు. ప్రమాదానికి సంస్థ యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమన్నారు. ప్రమాదానికి కారకులైన సంస్థల యాజమా న్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యాజమాన్యాలకు లీగల్ నోటీసులు జారీ చేస్తామని డీజీ తెలిపారు.

## ప్రజలు సూచించిన వ్యక్తికే చట్ట సభల్లో అవకాశం

ప్రాంతీయ వ్యవసాయ, మత్స్య సంఘాల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సైదు సత్యనారాయణ, బలే ఏసురాజు, నాయకులు ముంగర నరసింహారావు, నబిగారి రాంబాబు కొల్లేరు సమస్యలను వివరించారు.

కొల్లేరు కాంటూరు పరిధిని +5 కాంటూరు నుంచి +3 వరకూ కుదిస్తే 23,355 వేల ఎకరాల భూమి మిగులుతుందని ఆయనతో చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ, టీడీపీ నాయకులు కొల్లేరును కుదిస్తామని హామీ ఇచ్చారని జగన్‌కు వివరించారు.

***కేంద్రాన్ని శాసించగల సత్తా మనకొస్తే మరింత సులభతరం***

దేవుడి దయ, మీ అందరి ఆశీర్వాదంతో మన ప్రభుత్వం రాగానే కొల్లేరు సమస్యల పరిష్కారానికి రెండు ప్రణాళికలతో మందుకెళదామని వైఎస్ జగన్ అన్నారు. ముందు మన ప్రభుత్వంలో కొల్లేరు నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన నాయకుడితో కలిసి కొల్లేరు కాంటూరు కుదింపుపై కేంద్రంపై ఒత్తిడి తెద్దామన్నారు.

రెండో ప్రణాళిక ప్రకారం.. అందరూ సమావేశమై నిర్ణయం తీసుకుంటే ఆ దిశగా ముందుకు పోదామన్నారు.

## ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధక్షేత్రంలో రాష్ట్రపతి

అడుగుపెట్టారు. గురువారం ఉదయం థాయిస్ ఎయిర్‌ఫీల్డ్‌లో అడుగుపెట్టిన కోవింద్.. అక్కడి నుంచి సియాచిన్ చేరుకున్నారు. ప్రయాణ సమయంలో రాష్ట్రపతి సియాచిన్ గ్లేసియర్‌లో ఏరియల్ సర్వే చేశారు.

త్రివిధ దళాల అధిపతి హోదాలో ఉన్న కోవింద్ సియాచిన్ వార్ మెమోరియల్‌లో అమర వీరులకు నివాళులు అర్పించారు.

# సిట్ నివేదికను వెంటనే బహిర్గత పర్చాలి

## సిపిఐ(ఎం) నాయకుల డిమాండ్




విశాఖపట్నం : విశాఖ జిల్లా భూ కుంబకోణం పై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన విచారణా నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి 5 నెలలు పూర్తి కావస్తున్నా నేటికి నివేదికను బహిర్గత పర్చకపోవడాన్ని భారత కమ్యూనిష్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది. జగదాంబ వద్దగల సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ(ఎం) నాయకులు ఖండిస్తున్నారు. తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం సిట్ నివేదికను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

విశాఖ జిల్లాలో జరిగిన వేలాది ఎకరాల భూరికార్డుల టేంపరింగ్, అక్రమాలు, తనఖాలు తదితర వాటిపై విచారణకౖ3రు 2017 జూన్ 28న రాష్ట్ర ప్రభుత్వం సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం 6 నెలలు ప్రత్యక్షంగా 2,875 ఫిర్యాదులపై విచారణ జరిపింది. లక్షకు పైగా భూరికార్డులు, డాక్యుమెంట్లును పరిశీలన జరిపింది. 68 నిరభ్యంతర ధృవీకరణ పత్రాలపై విచారణ జరిపింది. మొత్తంగా సిట్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి 2018 జనవరి 29న సమర్పించింది. సిట్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి 5 నెలలు అవుతున్నా ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతపర్చడం లేదు. ఫలితంగా అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఈ భూ అక్రమాల్లో అధికారపార్టీకి చెందిన ఎంఎల్‌ఏలు, పెద్ద నాయకులు ఉన్నారు. ఎక్కువ అక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగినవి. అందుకే నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగపర్చడం లేదు.

అనకాపల్లి ఎమ్మెల్యే పీలా సత్యన్నారాయణ రామవరంలో 49ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేపించుకోవడం, పరుచూరి భాస్కరరావు ఆనందపురంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి బ్యాంకుల్లో తనఖా పెట్టడం వంటి అనేక అక్రమాలు మరియు దానికి పాల్పడిన వారు స్పష్టంగా రుజువైనా వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

గతంలో ఉడా ల్యాండ్ పుల్లింగ్‌లో రూ.500 కోట్లు విలువగల భూ అక్రమాలు జరిగాయని ఆ నాటి ఉడా విసి నివేదిక ఇచ్చారు. ఆనివేదికపై ఎలాంటి చర్యలు లేవు. దానిని బుట్ట దాఖలు చేశారు. ఆ కుంభకోణంలో ఉన్న వారు అత్యధికమంది నేడు తెలుగుదేశంలో ఉన్నారు. అందుకనే ఆ నివేదికపై ఎలాంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుచున్నాయి. భూ కుంభకోణాలే కాక ప్రభుత్వం అభివృద్ధి పేర వివిధ సంస్థలకు కేటాయిస్తున్న భూములు వెనుక పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకుంటున్నది. వీటన్నిటిపై కూడా విచారణ జరిపించాలని సిపిఐ (ఎం) డిమాండ్ చేస్తున్నది.

# జర్నలిస్టుల రైల్వే పాసులు రెన్యూవల్ చేయండి

- డిఆర్‌యంకు వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ వినతి
- తక్షణమే రైల్వే బోర్డు దృష్టికి తీసుకువెళ్తానని హామి



విశాఖపట్నం: జిల్లాలో జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే రెన్యూవల్ చేయాలని వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం ఉదయం రైల్వే డిఆర్‌యం ముకుల్ శరణ్ మాధుర్ ను వి.జె.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్ దుర్గారావు నేతృత్వంలో పాలక వర్గ సభ్యులు కలసి ఈ అంశం పై వినతి పత్రం అందజేశారు. 2017 డిశంబరు 31 వరకు జర్నలిస్టులకు రైల్వేపాసులు మంజూరు చేయడం జరిగిందని, తదుపరి రైల్వే బోర్డు నుంచి ఆదేశాలు రాలేదని రెన్యూవల్ నిలిపివేశారన్నారు. ఇటీవలే అర్హులైన జర్నలిస్టుల జాబితాను ఇక్కడ కార్యాలయ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వ ఐ.అండ్ పి ఆర్ విభాగం సమర్పించారని డిఆర్‌యం వివరించారు.

# స్థానిక సంస్థల బలోపేతమే టిడీపీ లక్ష్యం

## పార్లమెంట్ సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు



విజయనగరం : స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుంది అని పార్లమెంట్ సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. గురువారం గొల్లలపేట పంచాయతి నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు 14 నెలల పాటు జైలులో ఉన్న వ్యక్తి ప్రతిపక్ష నేతగా ఉండడం తెలుగు ప్రజల దౌర్భాగ్యం అన్నారు. అవినీతి పరులకు ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమన్నారు. రాష్ట్ర విభజన కారణంగా తీవ్రంగా నష్టపోయిన నవ్యాంధ్ర ను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూడవలసిన అవసరం ఉందన్నారు. విభజన హామీల అమలుకోసం చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యురాలు మీసాల గీత, జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వాతి రాణి, స్థానిక సర్పంచ్ ఈగల సత్యరావు, పార్టీ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వి పి రాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎన్. ఎం. రాజు, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బోద్దల నర్సింగరావు, జెడ్.పి.టి.సి. తుంపిల్లి రమణ, కెంగువ శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పాలిసెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

భీమునిపట్నం : భీమిలి లో స్థానిక కేంబ్రిడ్జ్ కోచింగ్ సెంటర్ లో పాలిసెట్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ లు గొలగాని. వగలబాబు, ఎల్. సంతోష్ కుమార్ లు చెప్పారు. పాలిసెట్ ఫలితాలు వచ్చిన సందర్భంగా తమ విద్యార్థులు ఘనత సాధించినట్లు చెప్పారు. 30 మంది పరీక్ష కు హాజరు కాగా వీరిలో కిలాన మనోజ్ కుమార్ కు 149ర్యాంక్, సుంకర మురళీ కృష్ణ కు 914ర్యాంక్, అదేవిధంగా ఏనుగుతల దీపక్ 1639 ర్యాంకులు వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులును కేంబ్రిడ్జ్ కోచింగ్ సెంటర్ సిబ్బంది, డైరెక్టర్ లు అభినందించారు.

# అధికారులు భూముల రికార్డులు మార్చేసారని ధర్నా

భీమునిపట్నం : తమ భూముల రికార్డులను అధికారులు తారుమారు చేసారని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద భీమిలి మండలం తాటితూరు గ్రామ రైతులు ఎన్.పైడిరాజు, ఎస్. శ్రీను, కె.కొండ ల పేరు మీద రెండు ఎకరాల తాలూకు రికార్డులు లను వేరే వాళ్ళ పేరు మీద ఎలా మార్చారని సబంధిత అదికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాటితూరు గ్రామంలో ఈ రెండు ఎకరాల తాలూకు రికార్డులు అధికారులు వెంట నె స్పందించి .మాకు న్యాయం చెయాలని కోరారు . ధరఖాస్తులు కావాలని దూరప్రాంతముల నుండి వస్తే కొందరు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని వారు అన్నారు.

# కైలాసపురంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం తేది: 10-05-2018 న స్థానిక కైలాసపురంలోని 35వ వార్డు సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గాజువాకలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 200 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 150 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు పైలా ముత్యాల నాయుడు, కొ్ట్ర కన్నారావు,వాసుపల్లి రాజు, ఈతలపాక సుజాత, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనా ప్రాజెక్టులతో గీతం అంతర్జాతీయ ఖ్యాతి

## ఐఐటి ప్రొఫెసర్ సుకుమార్ మిశ్రా



సాగర్‌నగర్: బోధనతో పాటు పరిశోధనా రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో నిలుస్తోందని ఐఐటి ఢిల్లీ ప్రొఫెసర్ సుకుమార్ మిశ్రా పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆద్వర్యంలో జరుగుతున్న ఎనర్జీ ఇంటర్నెట్ రీసెర్చి -టెస్ట్ జెడ్ డిసిమైక్రో గ్రిడ్ వర్క్‌షాప్‌ను గురువారం ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి ఇప్పటికే జాతీయ స్థాయిలో మంచి పేరు ఉందని భవిష్యత్తులో ప్రపంచంలోనే మేటి విశ్వవిద్యాలయంగా నిలవగలదన్న ఆకాంక్షను మిశ్ర వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మిశ్రాను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, సన్మానించారు. కార్యక్రమంలో యుజిసి వ్యవహరాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. రామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు 89 లక్షల 20 వేల ఆదాయం



సింహాచలం : శ్రీ సింహాద్రి నాథుని హుండీ లెక్కింపు కార్యక్రమం లక్ష్మివారం నాడు సింహగిరిపై జరిగింది అప్పన్నకి గడిచిన 15 రోజులకు భక్తులు సమర్పించిన నగదు 89 20 088 లక్షలను సమర్పించగా బంగారం 0 .167 .010 గ్రాములు వెండి 13 .313 .000 గ్రాములు సమర్పించగా విదేశీ కరెన్సీ యూ ఎస్ ఏ 1 డాలర్ సౌదీ 10 రియాధ్స్ సెంట్రల్ బాంక్ ఆఫ్ బెహ్రెయిన్ 1/2 దిరం సింగపూర్ 16 డాలర్లు మలేషియాన్ 27 ఆర్ ఎం కతర్ సెంట్రల్ 3 రియాధ్స్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కువైట్ 0 .75 దినార్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 10 దిరంస్ బి సీ బి 40 యూరో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ 52 బిజిసి ఎస్ రిపబ్లిక్ ఆఫ్ ఫిలిపైన్స్ 50 ఫిలిపినో వచ్చాయి

ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం ఈఓ కె. రామ చంద్రమోహన్ ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సరుగుడు, యుక్లేస్ వంటి పంటలకు మద్దతు ధర ఇవ్వాలి

## రైతు నాయకుల డిమాండ్



విశాఖపట్నం: రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక, కొన్ని పంటలకు మార్కెటు సౌకర్యం లేక అతివృష్టి - అనావృష్టితో ఇబ్బందులు పడుతున్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకాక గత్యంతరంలేని పరిస్థితుల్లో రైతులు సరుగుడు, (ఆయిల్ జామ్) యుక్లేస్ తోటలు వేసుకొని 5 సంవత్సరాలకు ఒక్కసారైనా డబ్బులు వస్తాయని ఎరురుచూస్తున్నారు.కొంతమంది రైతులు పట్టణ ప్రాంతాలకు, ఇతర జిల్లాలకు వలసలు పోతుంటే మరి కొంతమంది కొద్దిపాటి భూములను సరుగుడు తోటలు వేసి ఆయా గ్రామాల్లోనే కూలీలుగా, ఉపాధి కూలీలుగా పనులు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. రైతుల మద్దతు ధర పూర్తిగా పడిపోయింది. స్వామినాధన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా ఉత్పత్తికయ్యే ఖర్చుకు 50 శాతం కలిపి రైతులకు చెల్లించాలని కోరుతున్నాం.


కావున ఇప్పటికైన సరుగుడు, యుక్లేస్ పంటలకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు జిల్లాలోని సరుగుడు రైతులం కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో సరుగుడు రైతు సంఘం జిల్లా అధ్యక్ష/కార్యదర్శులు ఆదిరెడ్డి చిన్నబాబు, గండి నాయనబాబు, ఎ.పి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కర్రి.అప్పారావు, ఎ.పి.కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి. ఎ.భాలక్రిష్ణ, నాయకులు ఆర్.ముత్యాలనాయుడు, సాపిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వాహనములు 30రోజులలో రిజిస్ట్రేషన్ చేయించాలి

విశాఖపట్నం: రవాణా కమిషనర్, విజయవాడ ఉత్తర్వుల ప్రకారం డీలరు వద్ద కొనుగోలు చేసిన కొత్త వాహ నములు 30 రోజుల కాల వ్యవధితో తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఆ తర్వాత 30రోజులలో వాహన శాశ్వత రిజిస్ట్రేషనులు చేసుకోవాలి. ప్రత్యేక వాహన నెంబరు కావలసిన వారు 30 రోజులలోపు ఈ-బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా వారికి కావలసిన నెంబరు పొందవచ్చును. ఈ అవకాశం నాన్ ట్రాన్స్‌పోర్టు మరియు ట్రాన్స్‌పోర్టు వాహనములకు వర్తించును. ప్రత్యేక నెంబరు రిజర్వు చేసుకొనుటకు అవకాశం వుండదు. వాహనమునకు ప్రత్యేక నెంబరు కావలసిన వారు మా వెబ్‌సైట్ నందు మీ యొక్క తాత్కాలిక వాహన నెంబరు మరియు ఫోన్ నెంబరుతో రిజర్వు నెంబరు కొరకు లాగిన్ అవ్వవచ్చు. ట్రాన్స్‌పోర్టు వాహనములకు బాడీ బిల్డింగు అయిన్నంతవరకు ఆగకుండా ప్రత్యేక నెంబరు కొరకు ఈ-బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనవచ్చును. నెంబరు రిజర్వేషన్ మరియు రిజిస్ట్రేషన్ రెండు వేర్వేరు ప్రక్రియలు. పైన పేర్కొన్న అన్ని వివరములు కూడా వాహనదారులు గమనించగలరు.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



సింహాచలం : సింహగిరి మెట్ల మార్గంలో గల స్వయంభూ హనుమాన్ జయంతి వేడుకలు హనుమాన్ ఆలయంలో ఘణంగా జరిగాయి హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఉదయం పంచామృతములతో అభిషేఖం చేసి అనంతరం సుందరకాండ పారాయణం చేసి సింధూరం తమలపాకులతో సహస్రనామార్చన జరిపి 11 :30 గం లకు పుర్ణాహుతి హోమం అర్చకస్వామి రమేష్ ఆధ్వర్యంలో జరిపారు అనంతరం భక్తులకు అర్చకులు నాగరాజు ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ చేశారు ఈ కార్యక్రమానికి విశేషం గా సింహాచల గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు.


## మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

**ఇ-టెండర్ల ఆహ్వాన ప్రకటన**

కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్, స్టేషన్ రోడ్, విశాఖపట్నం-530 004 వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ స్టేజ్ రెండు కవర్ బిడ్ విధానంలో ఆన్‌లైన్ రేట్ బిడ్ కోరుచున్నారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | పనిపేరు | : | జిఇ(ఎన్‌బి) మరియు జిఇ(ఎన్‌డి) విశాఖపట్నం పరిధిలో భవనములకై ఎలక్ట్రిక్ మీటర్ రీడర్ యొక్క ఔట్‌సోర్సింగ్ సేవలు. | జిఇ(యు-1) విశాఖపట్నం పరిధిలో ప్రధాన రిసీవింగ్ సబ్‌స్టేషన్ కమాండ్ స్విమ్మింగ్ పూల్ వద్ద హెచ్‌బి స్విచ్‌గేర్‌నకు ప్రత్యేక మరమ్మతులు మరియు పాత నేవల్ పార్కు మరియు అనెక్స్ సబ్‌స్టేషను వద్ద ఆర్‌ఎమ్‌యుతో హెచ్‌టి స్ట్రక్చర్ల భర్తీ. | జిఇ(యు-1) విశాఖపట్నం పరిధిలో లిఫ్టు మిషను రూములకు ప్రత్యేక మరమ్మతులు | జిఇ(ఎన్‌బి) విశాఖపట్నం ఎజిఇ బి/ఆర్-2 పరిధిలో ఐఎన్‌ఎస్ సర్కార్స్, ఎమ్‌ఇఎస్ క్వార్టర్లు మరియు ఐఎన్‌హెచ్ కళ్యాణి వద్ద నిర్ధిష్ట రోడ్ల మరమ్మతులు/ రీసర్ఫేసింగ్ |
| 2. | అంచనా ధర | : | రూ. 22.00 లక్షలు | రూ. 88.00 లక్షలు | రూ. 39.00 లక్షలు | రూ. 99.00 లక్షలు |
| 3. | పూర్తిచేయు కాలం | : | 11(పదకొండు) నెలలు | 06(ఆరు) నెలలు | 06(ఆరు) నెలలు | 06(ఆరు) నెలలు |
| 4. | టెండరు ఐడి | : | 2018_ఎంఇఎస్_181672_1 | 2018_ఎంఇఎస్_181653_1 | 2018_ఎంఇఎస్_182853_1 | 2018_ఎంఇఎస్_182860_1 |

మరిన్ని వివరాలకై వెబ్‌సైట్: **www.defproc.gov.in /eprocure.gov.in/mes.gov.in** చూడగలరు.

**గమనిక:-**

1. వార్తా పత్రికలలో ప్రచురించబడిన ప్రకారం బిడ్లు కోరుతూ ప్రకటన టెండరు/బిడ్ డాక్యుమెంట్ ప్రకటనలో నమూనా భాగం కాదు.
2. టెండరు (ఐటమ్స్ రేట్) రకం వర్తిస్తుంది మరియు బిడ్ సిస్టమ్ స్వీకరించు అధికారిచే నిర్ణయించిన ప్రకారం ప్రత్యేకంగా తెలియజేయబడును.

సం/- **(ఎల్ఎమ్ శర్మ)**
ఎల్‌టి కల్నల్, ఎస్ఎస్‌డబ్ల్యూ
కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్ తరపున

**davp 10102/11/0329/1819**

# విజయభాను సంపాదకీయం

## సామరస్యంతో పరిష్కారం

ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాన్ని కట్టడి చేయడానికి కుదుర్చుకున్న ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం ఏర్పడ్డది. అమెరికా ఈ తొందరపాటు నిర్ణయం తీసుకోకుండా నివారించడానికి యూరప్ దేశాలు తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. యూరప్ దేశాలు ఒప్పందానికి కట్టుబడి ఉంటామని ప్రకటించటం ఊరట కలిగిస్తున్నది. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఉమ్మడి ప్రకటన చేస్తూ, అమెరికా నిర్ణయంపట్ల విచారం, ఆందోళన వెలిబుచ్చాయి. ఇరాన్ సహనం వహించాలని కూడా కోరాయి. వచ్చే కొన్ని వారాల్లో మిత్రులతో చర్చలు సాగుతాయి కనుక ఒప్పందానికి కట్టుబడి ఉంటామని ఇరాన్ అధ్యక్షుడు రౌహాని హామీ ఇచ్చారు. అయినప్పటికీ అమెరికా ఆంక్షలు విధిస్తే ఇరాన్ ఎంతకాలం కట్టుబడి ఉంటుందనేది ప్రశ్నార్థకంగా ఉన్నది. ఆంక్షలు వెంటనే విధించకుండా, మూడు నుంచి ఆరు నెలలపాటు ఒత్తిడులకు దిగాలని అమెరికా భావిస్తున్నది. మిత్రపక్షాలను నయానా, భయానా ఒప్పించి ఆంక్షలకు దిగాలనేది ట్రంప్ వ్యూహమై ఉండవచ్చు. పశ్చిమాసియాలో దుందుడుకుగా వ్యవహరిస్తున్న సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ మాత్రమే అమెరికాకు మద్దతు ఇస్తున్నాయి. 2015 జులై 14న ఇరాన్‌తో కుదిరిన ఈ ఒప్పందంపై భద్రతా మండలి శాశ్వత సభ్యదేశాలతోపాటు జర్మనీ, యూరోపియన్ యూనియన్ సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం మూలంగా ఇరాన్ తన అణ్వాయుధ కార్యక్రమాన్ని నిలిపివేసింది. ఈ ఒప్పందాన్ని కాపాడుకుంటూనే మరో ముందడగు వేయాలె తప్ప, కలహించుకోవడం వల్ల ఫలితం ఉండదు. ఒబామా కాలంలో కుదిరిన ఈ ఒప్పందాన్ని ట్రంప్ మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం లోపభూయిష్టంగా ఉందనేది ట్రంప్ అభిప్రాయం. ఒప్పందం పూర్తిగా తమకు అనుకూలంగానే ఉండాలని ఇరుపక్షాలు కోరుకుంటాయి. కానీ ఇరుపక్షాలు సర్దుబాటు చేసుకొని, చర్చల ద్వారా మరింత ముందుకుపోవాలె. ఒప్పందం ప్రకారం ఇరాన్ దగ్గర అణు రియాక్టర్‌ను నడిపే కొద్ది మోతాదు శుద్ధ యురేనియం మాత్రమే ఉంటుంది. ఈ మోతాదు అణ్వస్త్రం తయారు చేయడానికి అవసరమయ్యే శుద్ధ యురేనియంలో పది శాతం మాత్రమే. ఇతర పరికరాలపైనా తీవ్ర పరిమితులున్నాయి. అంతర్జాతీయ తనిఖీలు కూడా ఉంటాయి. ఒప్పందం ప్రకారం ఇరాన్ అణ్వస్త్రాన్ని తయారు చేయడం అసాధ్యం. ఈ ఒప్పందానికి అంగీకరించినందుకు ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలను ఎత్తివేశారు. ఇరాన్‌పై విధించిన పరిమితులు పదిహేనేండ్ల పాటు అమలులో ఉంటాయి. ఈలోగా చర్చల ద్వారా ఒప్పందాన్ని పొడిగించుకోవచ్చు. కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా అణ్వస్త్రాన్ని తయారు చేయబోమని కూడా ఇరాన్ ఒప్పందంలో హామీ ఇచ్చింది. ఈ పదిహేనేండ్లలో రెండుపక్షాలు పరస్పరం నమ్మకాన్ని పెంచుకోవాలె. సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ దేశాల నుంచి తమకు ముప్పు ఉన్నదని ఇరాన్ భయపడుతున్నది. ఆ భయాలకు ఆస్కారం లేకుండా, పశ్చిమాసియాలో శాంతియుత, సౌహార్ద పరిస్థితులు నెలకొల్పాలె. చర్చల ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించాలే తప్ప తెగేవరకు లాగకూడదు. కానీ ట్రంప్ ఇరాన్ ఒప్పందాన్ని ఇతర అంశాలకు ముడిపెడుతూ మొత్తం ఒప్పందం నుంచే వైదొలిగారు. ఇరాన్‌తో ఒప్పందం అణ్వస్త్ర తయారీని నివారించడానికి మాత్రమే పరిమితమైంది. కానీ ఒక దేశంగా ఇరాన్ అనుసరించే విధానాలన్నిటినీ మార్చడానికి కాదు. కానీ ట్రంప్ ఒప్పందం ద్వారా మొత్తం ఇరాన్ విధానాలన్నిటినీ శాసించాలని అనుకోవడం వల్లనే సమస్య వచ్చిపడ్డది. ఇరాన్ క్షిపణులు తయారుచేసుకోవడంపై ఆంక్షలు లేవనేది ట్రంప్ అభ్యంతరం. అదేగనుక అభ్యంతరమైతే దానిపై కూడా చర్చించుకోవచ్చు. సిరియాలో, లెబనాన్‌లో, పశ్చిమాసియాలోని ఇతర దేశాలలో ఇరాన్ కార్యకలాపాలను ఒప్పందం అడ్డుకోవడం లేదనే వాదన కూడా బలమైనది కాదు. పశ్చిమాసియాలో అటు సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ ఈ వైపున ఇరాన్ తమ ప్రాబల్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. దేశాల మధ్య ఉండే వైషమ్యాలను పరిష్కరించుకోవడానికి అంతర్జాతీయ వేదికలు ఉండనే ఉన్నాయి. ఈ వైషమ్యాలను కారణంగా చూపి ఎంతో ప్రయాసతో కుదుర్చుకున్న అణ్వస్త్ర నిరోధక ఒప్పందాన్ని కాలరాయడం మంచిది కాదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తర్వాత అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉంటారా అనేది సందేహంగా మారింది. వాతావరణ మార్పులను నిరోధించే ప్యారిస్ ఒడంబడిక నుంచి అమెరికా తప్పుకున్నది. మరికొన్ని అంతర్జాతీయ ఒప్పందాల నుంచి కూడా వైదొలిగింది.

# నోబెల్‌పై ఆసక్తి లేదు : ట్రంప్



వాషింగ్టన్: నోబెల్ బహుమతి పొందాలనే కోరిక తనకు లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఓ పాత్రికేయుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ట్రంప్ ను ఓ పాత్రికేయుడు...మీకు నోబెల్ బహుమతి తీసుకోవాలనే కోరిక ఉందా? అని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ సమాధానమిస్తూ... నోబెల్ బహుమతి తీసుకోవాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. అసలు దాని మీద నాకు ఆసక్తి కూడా లేదు. అయితే నాకు నోబెల్ ఇవ్వాలని సిఫార్సు చేసిన వారందరికీ ధన్యవాదాలు.ఇప్పటికయినా దీనిపై నేను స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. ప్రస్తుతం నాదృష్టంతా ప్రపంచం గెలుపు మీదనే. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు నేను ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. మా ఇరుదేశాల మధ్య మంచి వ్యాపార సంబంధాలున్నాయి. కొరియా దేశాల మధ్య సాన్నిహిత్యం ఏర్పడటానికి నేను కారణం అంటున్నారు. ఇరుదేశాల భవిష్యత్ గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా ఆ దేశాధినేతలకు సూచించాను. ఇప్పుడు వారిద్దరూ సరైన మార్గంలోనే ఉన్నారనుకుంటున్నా. దేశాలన్నింటితోనూ సత్సంబంధాలు కొనసాగించాలనేదే ప్రస్తుత నాలక్ష్యం. నాకు నోబెల్ బహుమతిపై నాకు ఎలాంటి ఆశలు, ఆకాంక్షలూ లేవు అని తెలిపారు.

అయితే ఒబామా హయాంలో మిత్రదేశాలు రెండేళ్ల పాటు చర్చించి కుదుర్చుకున్న ఇరాన్ అణు ఒప్పందాన్ని మంగళవారం ట్రంప్ రద్దు చేశారు. అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మిత్ర దేశాలు విచారం వ్యక్తం చేశాయి. ఐరోపా, ఫ్రాన్స్, జర్మనీ, కెనడా దేశాలు దీనిపై ఆందోళన వ్యక్తం చేశాయి. వారి దేశాల సంయుక్త భద్రతకు సంబంధించి ఈ ఒప్పందం ఎంతోముఖ్యమైందని ఆయా దేశాల అధ్యక్షులు తెలిపారు.

# నకిలీ ఓటు కార్డుల పాపం భాజపాదే!

బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు రోజుల్లో జరగనున్న నేపథ్యంలో బెంగళూరులో నకిలీ ఓటు కార్డులు లభ్యమవడం కలకలం రేపింది. నగరంలోని ఓ ఫ్లాట్‌లో దాదాపు పదివేల నకిలీ కార్డులను అధికారులు గుర్తించారు. దీనిపై ఎన్నికల సంఘం దర్యాప్తునకు కూడా ఆదేశించింది.

దీనిపై స్పందించిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య బుధవారం మీడియాతో మాట్లాడారు. నకిలీ కార్డులను సృష్టించింది భాజపా నేతలేనని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పరిపాలనలో ఇప్పటికే భాజపా ఎన్నో అక్రమాలకు తెగబడింది. కానీ, ఇంత దారుణానికి ఒడిగడుతుందనుకోలేదు. ఓడిపోతామన్న భయంతో ఇలాంటి పథకాలు రచిస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి నేను ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.. ఇలాంటి విషయాల్లో ఎన్నికలకు ముందు దర్యాప్తు చేపట్టడం ఇదే మొదటి సారి. ఎన్నికలు మరో మూడు రోజుల్లో ఉండగా ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. ప్రభుత్వ విధానాలను భాజపా దుర్వినియోగం చేస్తోంది. దీనిపై దర్యాప్తు చేయించే బాధ్యత ఎన్నికల సంఘం తీసుకుంటుంది. దీనిపై తీసుకోవాల్సిన చర్యలపై నేను ఏం మాట్లాడదల్చుకోలేదు. కర్ణాటకలో ఇలా జరగడం వల్ల రాష్ట్రం మీద చెడు అభిప్రాయం ఏర్పడుతుందనే విషయాన్ని మర్చిపోయినట్లున్నారు. రాష్ట్రం అన్నింట్లో మేటిగా



నిలపాలన్న కాంగ్రెస్ లక్ష్యానికి ఇలాంటి పనులు చేసి భాజపా గండికొడుతోంది. అని తీవ్రస్థాయిలో సిద్ధరామయ్య విమర్శించారు.

బెంగళూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో 9,740 నకిలీ ఓటు కార్డులు లభ్యమవడం కలకలం రేపింది. కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ ఈ ఘటనపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# లాలూకు పెరోల్: మీడియాతో మాట్లాడ కూడదు
## ఆంక్షలు విధించిన న్యాయస్థానం



పట్నా: దాణా కుంభకోణం కేసులో శిక్ష అనుభవిస్తున్న ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ మూడు రోజుల పాటు పెరోల్‌పై విడుదల కాబోతున్నారు. ఆయనకు న్యాయస్థానం ఐదు రోజుల పెరోల్ మంజూరు చేసినట్లు గతంలో వార్తలు వెలువడ్డాయి. కానీ, ఇప్పుడు మూడు రోజుల పెరోలే మంజూరు చేసినట్లు బిర్సా ముందా ఐజీ హర్ష్ మీడియా ద్వారా వెల్లడించారు.

త్వరలో లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ వివాహం చేసుకోబోతున్న సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన మాజీ మంత్రి చంద్రికా రాయ్ కుమార్తె ఐశ్వర్యరాయ్‌ను తేజ్ ప్రతాప్ మే 12న పెళ్లాడబోతున్నారు. ఈ నేపథ్యంలో లాలూకు ఝార్ఖండ్ న్యాయస్థానం పెరోల్ మంజూరు చేసింది. ఈరోజు సాయంత్రం లాలూ పట్నాకు బయలుదేరనున్నట్లు హర్ష్ తెలిపారు. అయితే పెరోల్ నేపథ్యంలో న్యాయస్థానం లాలూకు పలు ఆంక్షలు విధించింది. ఆయన బయట ఉన్న మూడు రోజుల పాటు మీడియాతో మాట్లాడకూడదు.

ఆయన చేసే ప్రతీ పని వీడియోలో రికార్డు అవుతుంది.

లాలూ బయట ఉన్నంత వరకు బిహార్, ఝార్ఖండ్ పోలీసులు ఆయనకు భద్రత కల్పిస్తారు. లాలూకు కేటాయించిన భద్రతా బలగాల్లో నలుగురు డీఎస్పీలను నియమించారు. ఏ పార్టీ నేత కానీ, కార్యకర్త కానీ లాలూను కలవకూడదు, మాట్లాడకూడదని న్యాయస్థానం నిబంధనలు విధించింది.

## కవి సమయం

### మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - భోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం

మాసం : ఛైత్ర ; తిథి: ఏకాదశి రా.8.20; పూర్వాభాద్ర ఉ.10.28; రా.వ.8.25ల 10.5.


శుక్రవారం 11-05-2018

**మేషం** : నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. మంచి వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. **వృషభం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరచరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగి స్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొ న్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. **ధనుస్సు** : దంపతుల మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలు తలెత్తు తాయి. అర్ధాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీ యుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపార స్తులకు మందకొడిగా ఉండును. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచ టం మంచిది. **మకరం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. సిమెంటు, ఇనుము, కలప వ్యాపారస్తులకు కలసిరాగలదు. స్త్రీలకు ఆరో గ్యంలో మెల కువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుము చేసుకోగలుగుతారు.

# రాజసం ఉట్టిపడే రాతి నిర్మాణాలు

సంకీర్తన

త్రికుటేశ్వరాలయం



సూర్యాపేటకు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న పిల్లలమర్రిలో కాకతీయుల కాలంలో జీవం పోసుకున్న దేవాలయాలు, శిల్పకళా సంపద.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. బౌద్ధ మతానికి సంబంధించిన ప్రతిమలను, జీవిత ఘట్టాలను, జ్ఞానోదయ చిత్రాలతోపాటు శాంతి చిహ్నాలు తదితర సన్నివేశాలు, ఆరామ కుడ్యాలపై ఎంతో అద్భుతంగా చెక్కబడ్డాయి. బౌద్ధ శిల్పకళలో సహజ సుందర దృశ్యాలకు, పశు పక్షాదులకు కూడా స్థానం లభించింది. అయితే మత ప్రచారానికి తోడ్పడే విధంగా అది రూపాంతరం చెందింది. ఉత్తర దక్షిణ శిల్పకళా సంస్కృతుల సమ్మేళనంతో కొత్త తరహా శిల్పకళను ఇక్కడ ప్రవేశపెట్టిన ఘనత కాకతీయులకే దక్కింది. క్రీ.శ.1000 నుంచి 1324 వరకు కాకతీయరాజులు ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. ఇదే కాలంలో వారి సామంతులుగా, మాండలికులుగా నల్లగొండను పాలించిన రేచర్ల వంశస్థులు ఈ తరహా శిల్పాలను ఆదరించారు. వీటిలో భాగంగానే పిల్లలమర్రి, పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామాల్లో నిర్మించిన దేవాలయాలు శిల్పుల మేధాశక్తి, కళలకు ప్రతీకలుగా చెప్పవచ్చు. ఒకవైపు కాకతీయ సామ్రాజ్య సంరక్షణకు యుద్ధాలు చేస్తూనే మరోవైపు శిల్పకళను ప్రోత్సహించడం వారి బహుముఖ ప్రజ్ఞాపాటవాలకు నిదర్శనం. ఆనాటి శిలలపై నగ్న దృశ్యాలు, సౌందర్య కుసుమాలు తదితర దర్పణంలాంటి చెక్కడాలు కళ్లను మైమరిపిస్తాయి.

**త్రికుటేశ్వరాలయం**

పిల్లలమర్రి గ్రామం ఉన్న త్రికుటేశ్వరాలయాన్ని కాకతీయుల రాజు అయిన రేచర్ల నామిరెడ్డి క్రీ.శ.1202లో నిర్మించారు. దుందుభి నామ సంవత్సరం చైత్రశుద్ధ ఏకాదశి శనివారం నాడు రాజు తన పేర నామేశ్వరలింగం ప్రతిష్ఠించి పూజాధికారులకు, దూపదీప నైవేద్యాలకు భూదానం ఇచ్చారు. ఈ విషయం వివరిస్తూ అక్కడ శాసనం కూడా రాయించారు. అదే ఆలయంలో మూడు శివాలయాలు ఏర్పాటు చేశారు. నామిరెడ్డి పేరు మీద నామేశ్వరాలయం మొదటిది కాగా, రాజు తన తల్లి పేరు మీద కాచేశ్వర, తండ్రి పేరున కామేశ్వర లింగాలను దేవాలయంలో ప్రతిష్ఠించాడని శాసనంలో ఉంది.

**దేవాలయాలతోపాటు పెద్దచెరువు**

పిల్లలమర్రిలో శిల్పకళా సంపద ఉట్టిపడే దేవాలయాలే కాదు.. త్రికుటేశ్వరాలయానికి అతి సమీపంలో పెద్ద చెరువు కూడా ఉంది. మూసీ నదిలో నీళ్లున్నంత కాలం ఆ చెరువులో జలకళ ఉట్టిపడుతుంది. **800 ఏళ్ల నాటి బావి**

ఎరుకేశ్వరాలయ ఆవరణలో 800 సంవత్సరాల క్రితం బేతిరెడ్డి భార్య ఎరుకసాని తాగునీటి కోసం తవ్వించిన బావి ఇప్పటికీ ఉంది. ఎంతటి వర్షాభావ పరిస్థితులు నెలకొని కరువు వచ్చినా ఆ బావిలో నీరు ఇంకిపోలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

**త్రికుటాలయంలో ఆసక్తికరమైన నంది**

త్రికుటేశ్వరాలయంలో శివలింగాలను కాపాడేందుకు రేచర్ల నామిరెడ్డి నంది విగ్రహాన్ని చేశారు. ఆ నంది మూడు శివలింగాలను కాపాడుతున్నట్లు అనిపిస్తుంది. మూడింటిలో ఏ శివలింగం ముందు నిలబడి చూసినా నంది దాని వైపే చూస్తున్నట్లుగా కనిపిస్తుంది. అక్కడకు వచ్చే భక్తులు మూడు లింగాలను దర్శించుకొని వెళ్తుంటారు.



త్రికుటాలయంలో ప్రత్యేక నంది విగ్రహం

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## గిరిజన రైతులకు ప్రభత్వం ఇస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోండి

### ఉద్యానవనశాఖ హార్టి కల్చర్ అధికారి ఈశ్వరరావు

అనంతగిరి : గిరిజన రైతులకు ప్రభత్వం ఇస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోమని ఉద్యానవన శాఖ హార్టి కల్చర్ అధికారి ఈశ్వరరావు అన్నారు. గురువారం అనంతగిరి మండలంలో ఉద్యానవన శాఖద్వరా డ్రిప్ 100-/-శాతం రాయితీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఆయిల్ ఇంజన్ మరియు బోర్ వెల్ ఉండి యస్సీ యస్టి చిన్న సన్నకారురైతులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది మన్యంలో పాతవిత్తనాలుతోనే పశుపు అల్లం పంటలు వేయడం వలన గిరిజనులు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో అనంతగిరి మండలంనకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## సోమన్నపాలెంలో తాగునీటి ఎద్దడి

యలమంచిలి రూరల్ : మండలంలోని లైను కొత్తూరు పంచాయతీ సోమన్న పాలెం గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. ప్రజలు దాహం కేకలతో అలమటి స్తున్నారు. నాలుగు రోజులుగా కుళాయిలు రాకపోవడంతో బోర్లు, బావుల నీటిపై ఆధార పడుతున్నారు. ఎండల తీవ్ర తకు భూగర్భ జలాలు అడు గంటిపోతుండటంతో అవి కూడా సక్రమంగా పని చేయడం లేదు. దీంతో టీడీపీ నియోజకవర్గ నేత సుందరపు విజయకుమార్ ఏర్పాటు చేసిన సుందరపు సేన ట్యాంకర్‌తో నీరు సరపరా చేస్తుండటంతో గొంతు తడుపు కుంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పం దించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 37వవార్డులో వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు పింఛన్లు అందజేత



విశాఖపట్నం: 37వ వార్డు పరిధిలో ఇందిరానగర్-1 గ్రామంలో కమ్యూనిటీ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం వారు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు అందజేస్తున్న ఫెన్షన్‌లు 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు దగ్గరుండి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫెన్షన్ దారులకు ఫెన్షన్ తీసుకోవటంలో ఎటువంటి ఇబందులు కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని, వారి సమస్యలు పరిష్కరించటానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడుకి ప్రజలు ఎప్పుడు తోడుగా ఉండాలని అయన మన కోసం నిరంతరం శ్రామికుడిలా పనిచేస్తు న్నారని ఆయనకు మనం మద్దతునివ్వాలని కోరారు. రాష్ట్ర విభజన హామీలకు ప్రత్యేక హోదా కోసం ఆయన చేస్తున్న ధర్మ పోరాట దీక్షకు మనమందరం మద్దతునివ్వాలని కోరారు.

## రేపు జగన్నాథరావు పట్నాయక్ పాలరాతి విగ్రహావిష్కరణ



విశాఖపట్నం: ప్రముఖ విద్యావేత్త, కళా పోషకులు, శిష్టకరణ సంఘం ప్రతినిధి ఏ.వి.జగన్నాథరావు పట్నాయక్ పాలరాతి విగ్రహాన్ని, మందిరాన్ని ఈనెల 12న రాజాంలో ఆవిష్కరిస్తున్నట్లు ఇందిరానగర్ శిష్టకరణ సంఘం అధ్యక్షుడు డబ్బీరు సత్యప్రసాద్, కార్యదర్శి పివిజి రమణారావు తెలిపారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ శిష్టకరణాల అభివృద్ధికి జగన్నాథరావు పట్నాయక్ ఎనలేని కృషి చేశారని చెప్పారు.కళాకారులను, క్రీడాకారులను కూడా ఎంతగానో ప్రోత్సహించారని అన్నారు. అన్ని విధాలుగా వెనుకబడి వున్న శిష్టకరణాలను బిసి'డి'లో చేర్పించిన మహనీయుడని కొని యాడారు. వారు కుమారులు నాగార్జున, కృష్ణార్జున ఆయన ఆశ యాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 12న రాజాంలో నిర్వహించే కార్యక్రమానికి ఆయన కుటుంబసభ్యులు హాజరవు తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సేవా సంఘం సభ్యులు బి.వెంకటరావు, ఎస్.వి.రమణయ్య, బలివాడ అప్పల నరసయ్య, బలివాడ హరిబాబు, ఫక్కీ సురేష్, కె.పావని, సామాజికవేత్త సన్‌మూర్తి, హరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

నాతవరం : మండలంలో హనుమాన్ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకునేందుకు దళితులందరూ ఐక్యంగా పోరాడాలి

### జిల్లా కోర్టు ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్

నర్సీపట్నం : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కాపాడుకునేందుకు దళితులందరూ ఐక్యంగా పోరాడాలని జిల్లా కోర్టు ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం నర్సీపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేశ వ్యాప్తంగా దళితులు ఆత్మ నూన్యతకు లోనయ్యే విధంగా సుప్రీంకోర్టు వ్యవహరించడాన్ని ఆయన తప్పుపట్టారు. కేంద్రం జోక్యంతోనే సుప్రీంకోర్టు ఇటువంటి తీర్పునిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని దళితులందరూ భావించే పరిస్థితి, ప్రమాదం నెలకొందన్నారు.

భారత రాజ్యాంగంలోని హక్కులు కాలరాయాలనుకోవడం ఒక జాతిపై న్యాయవ్యవస్థ తీరుకు తదితర విషయాలు దేశంలోని దళితులందరికిపై ప్రభావం చూపడం వల్ల అనేకులు చనిపోయా రన్నారు. దళితులందరూ తమ ఆత్మరక్షణకై పోరాడాలని వచ్చే విధంగా న్యాయవ్యవస్థ వ్యవహ రించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డికెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు, గాతాడ సహదేముడు, చిట్ల చల పతి, నక్కపల్లి నూకరాజు, ఎం.అర్జునరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, యాదగిరి దాసు తదితరులు పాల్గొన్నారు.

## సంకీర్తన సార్వభౌముడు అన్నమయ్య

### - జస్టిస్ అప్పారావు



విశాఖపట్నం : పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం కమిటీ వారి ఆధ్వర్యంలో సీతమ్మధారలోగల పాపాహోం ఫర్ గర్ల్స్ ప్రాంగణంలో వైభవంగా 610వ అన్నమాచార్యుని జయంతి, హనుమాన్ జయంతిని నిర్వహించి తదుపరి అన్నమా చార్య సంకీర్తనా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినాము. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ డి.అప్పారావు హాజరై జ్యోతిని వెలిగించి 610వ అన్నమాచార్యుని జయంతిని ప్రారంభించినారు. అనంతరం ఆయన సభికులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామిపై 32వేల సంకీర్తనలు రచించి సంకీర్తనా సార్వభౌమునిగా అన్నమాచార్యులవారు నిలిచారని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన పాపాహోం వైస్ చైర్మన్ ఫక్కీ రప్ప మాట్లాడుతూ తొలి తెలుగు వాగ్గేయకారుడిగా అన్నమా చర్యులవారు లభించడం తెలుగువారి అదృష్టమన్నారు. పాపాహోం అధ్యక్షులు పి.సత్య నారాయణ, పాపాహోం కార్య దర్శి పి.వెంకటేశ్వరరావు, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజ శేఖర్, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ప్రముఖ సంగీత విద్వాంసురాలు పి.వి.ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొని ప్రసం గించి అన్నమాచార్యుని మరియు ఆంజనేయ స్వామివారి వైభవాన్ని తెలిపారు. సభానంతరం ప్రముఖ సంగీత విద్వాంసురాలు స్వరరాగఝరి సంగీత సంస్థ వ్యవస్థాపకురాలు పి.వి.ఎస్.లక్ష్మి తన మధుర గాత్రంతో సప్తగిరి సంకీ ర్తనలు వారి శిష్యబృందంతో కలిసి గానం చేసి అందరి మన్నన లను పొందారు. అనంతరం అన్నమా చార్య సంకీర్తన శిక్షణలో భాగంగా విద్యార్థు లకు, పాపా హోం బాలికలకు సంగీతం రాగాలలో గల మెళకువలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపాహోం అధ్యక్షులు పి.సత్య న్నారాయణ, కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, కోశాధికారి వి.వెంకట రత్నం, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పాపాహోం కార్యవర్గ సభ్యులు డి.ఎస్.ప్రకాశ్‌రావు, ఆర్.సి.జైన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా హామీ వెంటనే అమలు చేయాలి



సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నాతవరం : ప్రత్యేక హోదా హామీని కేంద్రదం వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. గురువారం నాతవరం మండ లంలో సిపిఐ మండల సమితి సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని, ఇప్పుడేమో ప్రధాని దొంగదీక్షలు చేసి మరొకసారి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బిజెపితో అధికారం పంచుకొని అప్పుడు ఎన్నికలలో లబ్ధి పొందటం కొరకు హోదా వద్దు ప్యాకేజీయే ముద్దు అని చెప్పిన చంద్రబాబునాయుడు ఇప్పుడు హోదా పోరాటం చేస్తూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. అదే విధంగా విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, ఇచ్ఛాపురం నుండి విశాఖపట్నం వరకు మే 21న రైల్వేజోన్ సాధన సమితి ఆధ్వర్యంలో రైలు యాత్రను చేస్తున్నామని, దీనిని జయప్రదంచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్.రాజుబాబు, మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు, మాణిక్యం, అప్పారావు, మాసర్లరాజు, భవానీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సిట్ నివేదికను వెంటనే బహిర్గత పర్చాలి -సిపియం



అనంతగిరి : విశాఖ జిల్లా భూ కుంభకోణం పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బ్రందం (సిట్ ) తన విచారణ నివేదిక ను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి నెలల పూర్తి కావస్తున్నా నేటికి ఆ నివేదికను బహిర్గత పర్చకపోవడం అన్యా యం. తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం సిట్ నివేదికను ప్రజల ముందు ఉంచాలని ఈ రోజు సిపిఎం జిల్లా కార్యా లయంలో జరిగిన ప్రెస్ మీట్ లో డిమాండ్ చేశారు. దీనికి అనుబందగా అనంతగిరి సిపియం నాయకులు మొసియ నాగులు సిట్ నివేధిక ప్రభుత్వం భహిర్గతం చేయాలని కోరారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం

### వ్యక్తి మృతి





అనంతగిరి : మండలంలోని కొత్తూరు పంచాయతీ తుమ్మానువలస గ్రామంలో బొర్రా పంచాయతీ బొర్రా గ్రామమునకు చెందిన ఎమ్.అనీల్ (42) బొర్రా వివాహమునకు వచ్చి తిరుగు ప్రయాణం స్వగ్రామం విజయ నగరం వెళ్తుండగా గురువారం ఉదయం తెల్లవారుజామున 6గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ఇతనిని స్థానికులు సహాయంతో 108వాహనంలో శృంగవరపుకోట ప్రభుత్వ హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గమద్యలో చనిపోయినారు ఇతనకు ఒక కుమారుడు ఒక కుమార్తె కలరు. ఇతను చనిపోడం తో కుటుంబం లో విషాదచాయలు అలుముకున్నాయి.

## గ్రంధాలయంలో గణితంపై శిక్షణ




అచ్యుతాపురం: గ్రంధాలయాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో గురువారం స్థానిక రవీంద్ర స్కూల్ గణిత ఉపాధ్యాయుడు డి.శ్రీనువాసరావు విద్యార్థులకు గణితంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గణితం పట్ల శ్రద్ధ చూపితే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు గణితంలో మెళుకువలు నేర్చుకుంటే గణితంలో రాణించవచ్చున్నారు. ఈ శిబిరంలో గ్రంధాలయ అధికారి డి.కోటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టసవరణ కేంద్ర ప్రభుత్వానికి తగదు

### రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్



గొలుగొండ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టసవరణ కేంద్ర ప్రభు త్వానికి తగదని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, జిల్లా కోర్టు ప్రముఖ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలో కొత్తమల్లంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్య క్రమంలో ఆయన దళిత నేతలతో కలిసి పాల్గన్నారు. ముందుగా గ్రామంలో దళిత నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన విగ్రహావిష్కరణ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి చూస్తుందని, ఇది దళితులకు అన్యాయం చేయడమేనన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టసవరణ చేయకుండా గతంలో మాదిరిగానే కొనసాగించాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. అంబేద్కర్ ఆశయా లకు అనుగుణంగా యువత మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి చిట్ల చలపతిరావు, జిల్లా దళిత నాయకులు పతివాడ రాంబాబు, మాజీ ఎంపిపి బడ్డు వెంకటరమణ, మండల టిడిపి నాయకులు చిటికెల సాంబమూర్తి, వైసిపినాయకులు పోలిరెడ్డి రాజుబాబు, స్థానిక సర్పంచ్ కె.రాజులమ్మ, జైభీమ్ సంఘం సభ్యులు ఎన్.చిరంజీవి, బి.రమేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, దళిత నాయకులు ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుంచి దివ్యాంగులకు బస్‌పాస్‌ల జారీ శిబిరాలు

### ఆర్టీసి డిపో మేనేజర్ సూర్యపవన్‌కుమార్

నర్సీపట్నం : దివ్యాంగులకు ఈ నెల 14 నుంచి 20 వరకు వివిధ మండలాల్లో బస్‌పాస్‌ల జారీ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ సిహెచ్.సూర్యపవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 14న కృష్ణదేవిపేట, 15న మాకవరాపలెం, 16న చింతపల్లి, 17న లంబసింగి, 18న పెదవలస, 19న కొత్తకోట, 20న కొయ్యూరులలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. బస్‌పాస్‌లు కావల్సిన దివ్యాం గులు తమ వెంట ఆధార్ కార్డు, సదరన్ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో పాటు జెరాక్స్ కాఫీలు, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకురావాలన్నారు. 50శాతం రాయితీపై వీరందరికీ బస్‌పాస్‌లను అందించడం జరుగుతుందన్నారు.

## వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీలకు అదనపు సౌకర్యాలు

రావికమతం : వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీలకు ప్రభుత్వం అదనపు సౌకర్యం కల్పిస్తుంది. మండలంలో 10వేలకు పైగా కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో ప్రభుత్వం వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుంది. కూలీతో పాటు అదనంగా తాగునీటికి రూ.5, రూ.5విలువ చేసే మజ్జిగ అందజేస్తున్నారు. అలాగే పనులు జరిగే ప్రదేశంలో నీడకు ప్రతి శ్రమశక్తి సంఘానికి షేడ్ టెంట్స్ సరఫరా చేస్తున్నారు. ఆరోగ్య రక్షణ కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పని ప్రదేశం ఐదు కిలో మీటర్ల కంటే ఎక్కువగా ఉంటే అదనంగా పది శాతం ప్రయాణభత్యం, దివ్యాంగ కూలీలకు పది శాతం అదనపు ప్రయాణభత్యం, అన్ని కాలాల్లో 30శాతం అదనపు కూలి చెల్లింపు. పని ప్రదేశం,రాకపోకల సమయంలో ప్రమాదానికి గురైతే వైద్య ఖర్చులు చెల్లింపు పని జరిగే ప్రదేశాల్లో కూలీలు మృతి చెందినా..శాశ్వత అంగవైకల్యానికి గురైనా రూ.50వేల పరిహారం చెల్లించనున్నారు. అంతేకాదు వైద్యులు సిపారసు చేసిన విశ్రాంతి సెలవు కాలంలో 50శాతం కూలి చెల్లింపు, ఏప్రిల్, మే నెలల్లో ప్రత్యేక వేసవి భత్యంగా 20 నుంచి 30 శాతం వరకు అదనంగా కూలిచెల్లిస్తున్నారు.

## సిద్ధమవుతున్న పంచాయతీ ఓటర్ల జాబితా

కొయ్యూరు : పంచాయతీల ఓటర్ల జాబితానపు 15 రోజుల నుంచి కార్యదర్శులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే జాబితాను సిద్ధం చేసిన కార్యదర్శులు వాటిని ఆన్‌లైన్‌లో ఉంచుతున్నారు. ఈ నెల 15న ఎన్నికల సంఘం తుది జాబితాను ప్రచురిస్తుంది. దీనిలో భాగంగా పంచా య తీల వారీగా జాబితాను రూపొం దించారు. రెండు మూడు రోజుల్లో మొత్తం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తికానుంది.

EDUCATION
One Sitting (for Discontinued only)
PASS GUARANTEE GUIDANCE
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc., Diploma/B.Tech/M.Tech/10 th/Inter/BBM/MBA/MCA
98487 21118
98487 31118

# బాలబాలికలకు ఉజ్వల భవిష్యత్ తాత్త్విక బాలవికాస్



పిఠాపురం : పుష్పాలను వికసింపచేసి, బాల బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్ప రచి, వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక నవమ పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషా స్వామి ఆకాంక్షిం చారు. గురువారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆశ్రమప్రాంగణంలో ఏర్పాటుచేసిన "తాత్త్విక బాలవికాస్" 7 రోజుల వేసవి శిబిరానికి పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా స్వామి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికాసమావేశంని ఉద్దేశించి పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా మాట్లడుతూ ఏప్రిల్ 17 నుండి మే 6 వరకు ఉభయతెలుగు రాష్ట్రాలో 45 గ్రామాలు పట్టణాలు, నగరాలు, గిరిజన ప్రాంతాలలో దేశ సమగ్రత విశ్వ మానవ శాంతి కొరకు జ్ఞానచైతన్య సదస్సు నిర్వహించమని, లక్షలాది ప్రజలు పాల్గొని విశ్వశాంతి ప్రార్ధనలు నిర్వహించా రన్నారు. విశాఖపట్నంలో మే 6న "మతసామ రస్యము - విశ్వశాంతి" సభనిర్వహించి 7 మతాల ప్రముఖులచే దేశ సమగ్రత - విశ్వమానవ శాంతి ఆకాంక్షిస్తూ చెయ్యి చెయ్యి కలిపి ప్రతిజ్ఞ చేసారని డా॥ ఉమర్ ఆలీషా అన్నారు.

ప్రతి సభలోను వందలాది, వేలాది మందిచే పర్యావరణ పరిరక్షణకు మొక్కలునాటి "నా మొక్క - నా శ్వాశ" అనే కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని డా॥ఉమర్ ఆలీషా స్వామి పిలుపునిచ్చారు. వేసవిలో 45 చలివేంద్రాలను, మజ్జిగ చలివేంద్రాలను, పక్షుల చలివేంద్రాలను స్థాపించి జీవకోటిపై దయ, కరుణ ప్రకటించారు. తాత్త్విక బాలవికాస్ కార్యక్రమం 7-5-2018 నుండి 13-5-2018 వరకు 72 మంది బాలబాలికలతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎ.వి.వి.సత్యన్నారాయణ, ఎన్.టి.వి. ప్రసాద్వర్మ, ఆకుల రవితేజ ప్రెస్ కో-ఆర్డనేటర్ వందన సమర్పణ చేసారు.

# అమలాపురం మండలం ఎంపిపి సభ్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరణ



అమలాపురం: అమలాపురం మండలం ఎంపిపి సభ్యులుగా యెరుబండి వెంకటేశ్వర రావు పదవీ బాధ్యతలను గురువారం స్వీకరిం చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశం ఎంపిపి వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి, హెూంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావుల అండదండలతో మండలంలోని బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. అలాగే గ్రామాలలో పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి వెంకటేశ్వ రరావుకు శుభాకాంక్షలు తెలియజేసినవారిలో జెడ్పిటిసి అధికార జయవెంకట లక్ష్మి, సర్పంచ్లో బొంతు గోవిందు శెట్టి, చొల్లంగి సాయిబాబా, రాజులపూడి భీముడు, నడింపల్లి ఉదయబాబు, పాలమూరి ధర్మపాల్, ములపర్తి సత్యనారాయణ, ఎంపిడిఓ ఎ శారాణితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేశారు

# బ్రైడ్ ఆఫ్ ఇండియా సీజన్ 6లో హనీమూన్ ట్రిప్కు ఎంపికైన జంటల ప్రకటన




విశాఖపట్నం : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న 'బ్రైడ్ ఆఫ్ ఇండియా సీజన్ 6'లో తొలివిడత హనీమూన్ ట్రిప్ వెళ్ళబేయే విజేతల జంటలను ఎంపికచేయడానికి లక్కీడ్రా నిర్వహించింది. దుబాయ్, మలేషియా, సింగపూర్, బాలి మరియు హాంగ్కాంగ్ వంటి దేశాలకు ఉచిత హనీమూన్ ట్రిప్ వెళ్ళడానికి ఆంధ్రప్రదేశ్లోని ఆరు షోరూములు (విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, నెల్లూరు మరియు కడప) నుండి అదృష్ట జంటలను ఈ లక్కీ డ్రా ద్వారా ఎంపికచేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా కొత్తగా పెళ్ళైన 1000 అదృష్టజంటను ఈ లక్కీ డ్రా ద్వారా ఎంపికచేసి హనీమూన్కు పంపిస్తారు. దీనిలో భాగంగా తొలి విడతగా 175 అదృష్ట జంటలను ఎంపికచేశారు. త్వరలో ఆయా ప్రాంతాల షోరూంల నుండి విజేతలకు వివరాలు పంపబడతాయి.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ అభయాంజినేయ స్వామి జయంతోత్సవం



గాజువాక: శ్రీశ్రీశ్రీ అభయాంజినేయస్వామి జయంతోత్సవం వైభవంగా నిర్వహించారు. పారిశ్రామికప్రాంతం మల్కాపురం ప్రధాన రహదారి వద్ద నెలకొన్న శ్రీశ్రీశ్రీ అభయాంజినేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సంధర్బంగా ఈ వేడుకను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారు జామునుంచి స్వామివారికి అర్చకుల సమక్షంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది హనుమాన్ జయంతిని వైభవంగా నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పిలకరమ్మోహన్రెడ్డిదంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి 20 వరకు ప్రత్యేక ఓటర్ల నమోదు

యానాం : 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సుకలిగిన ఓటర్లకు ఓటు హక్కు నమోదుచేయడానికి ఈ నెల 15 నుండి 20వ తేదీవరకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పరిపాలనాధికారి, ఎన్నికల నమోదు అధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఏ ఒక్క ఓటరునూ వదలివేయకూడదు అన్న దృఢసంకల్పంతో 2018లో జాబితాలో చేర్చాలన్న సదుద్దేశ్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను నిరంతర నవీకరణ చేసే ప్రక్రియలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం వారు చనిపోయిన ఓటర్ల పేర్లను కూడా జాబితా నుండి తొలగించాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులు ఇంటింట పర్యటించి మొబైల్ అనువర్తనంతో సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

# ఎ.పి.ఆర్.జె.సి ఎంట్రన్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్.డి.ఒ.



కాకినాడ : కాకినాడ అర్బన్ మరియు రూరల్ మండలము నందు జరుగుచున్న ఎ.పి.ఆర్.జె.సి ఎంట్రన్స్ పరీక్షా కేంద్రములను ఆర్.డి.వో. ఎల్.రఘుబాబు ఈ రోజు ఉదయము పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసియున్నారు. ఆర్.డి.వో రఘుబాబు మడ్లాడుతూ కాకినాడ అర్బన్ మరియు రూరల్ మండలము నందు సుమారు 17 కేంద్రములనందు పరీక్షలు జరుగుచున్నవని, సదరు పరీక్షా కేంద్రములో విద్యార్థులకు వేసవి నేపద్యములో ఏ విధమైన అసౌకర్యము కలుగకుండా త్రాగు నీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించాలని అదేవిధముగా ఏ విధమైన మాస్ కాపీయింగు ఆస్కారము లేకుండా చర్యలు తీసుకోవాలని పరీక్షా నిర్వాహకులను ఆదేశించియున్నారు. ఆర్.డి.వో రఘుబాబు గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ నందు మరియు బాష్యం హై స్కూల్ అశోక్ నగర్ నందు పరీక్షా కేంద్రాలను పరిశీలన చేశారు. ఈ యొక్క పరిశీలనలో ఆర్.డి.వో రఘుబాబుతో పాటు జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జి.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమరాల ఏర్పాటుకు చర్యలు

యానాం: నియోజకవర్గంలో సిసి కెమరాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. ముంబాయికి చెందిన క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీస్ లిమిటెడ్ ప్రతినిధి జితేంద్ర భవితా బృందం యానాంలో మంత్రి మల్లాడితో సమావేశమై సిసి కెమరాల ఏర్పాటుపై చర్చించారు. నియోజకవర్గంలోని ప్రధాన కూడలిలో గ్రామీణ ప్రాంతాలలో సైతం సిసి కెమరాలు ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ప్రతిపాధనలు సిద్ధంచేయాలని సూచించ డంతో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు. సుమారు 170 కెమరాలు ఏర్పాటుచేయవలసి ఉందని దానికి సంబంధించిన విధివిధానలపై ముంబాయి బృందం నివేదిక సమర్పించనున్నారు. దీనిపై ప్రభుత్వం తుది అమోదం అనంతరం సిఎస్ఆర్ నిధులద్వారా సిసి కెమరాలను ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి మల్లాడి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్నవరం విచ్చేయునున్న శ్రీశ్రీశ్రీ శృంగేరి స్వామివారు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంనకు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శారదాపీఠం శృంగేరి స్వామివారు నేడు (శనివారము) సాయంత్రం 5-00 గం.లకు విచ్చేయుచున్నారు.కావున స్వామివార్ని దర్శించుకొనే భక్తులు పురుషులు అయితే పంచె,అంగవస్త్రము ధరించవలెను. స్త్రీలు ఉచితమగు సాంప్రదాయ దుస్తులు ధరించవలెను. కావున భక్తులు, గ్రామస్థులు అందరూ పాల్గొని శ్రీ స్వామివారి ఆశీర్వాదములు పొందవలెనని కార్యనిర్వహణాధి ఎమ్ జితేంద్ర తెలియజేసారు.

# సత్యదేవున్ని దర్శించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మెన్ కారెం.శివాజీ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మెన్ శ్రీ కారెం.శివాజీ కుటుంబ సమేతముగా దర్శించి ప్రత్యేక పూజలు చేసారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఎసి ఈరంకి. జగన్నాధరావు ఘన స్వాగతము పలికారు. దర్శనానంతరము వేదపండితులు వేదాశీస్సులు అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాజాల.చిట్టిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ టిడిపి కార్యదర్శి పలివెల. సతీష్, సరమర్ల.మోషేరావు, గుల్లా.దాసు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతివేడుకల్లో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప



అమలాపురం: శ్రీహనుమాన్ జయంతి సంద ర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అమలాపురంలోని కె.అగ్రహారం రోడ్డులో వేంచేసియున్న శ్రీదాసాంజ నేయ స్వామివారి ఆలయా నికి విచ్చేసినమంత్రి ఆంజనేయస్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. ముందుగా మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంత్ర వెంట అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ కర్రి రామ స్వామి(దత్తుడు) రైతు నాయకులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, అమలాపురం సబడివిజనల్ పోలీసు అధికారి ఎవిఎల్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీతలేక దుర్గంధం వెదజల్లుతున్న మురికి కాలువలు

పిఠాపురం : ఒక ప్రక్క ప్రధాన మంత్రి స్వచ్ఛభారత్ అంటూ అనేక మున్సిపల్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తుంటే పిఠాపురం మాత్రం అందుకు విరుద్ధంగా మారింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుంది. కాలువలలో పూడికతీత తీయకపోవడం వల్ల నీరు రోడ్లపైకి ప్రవహిస్తుంది. తూతూ మంత్రంగా పూడికతీత పనులు సాగిస్తున్నా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తైనా చూడటంలేదు. అధికార పార్టీకి చెందిన 21వ వార్డు కౌన్సిలర్ కావడంతో అక్కడ ప్రజలు ఎంతో శుభ్రతను ఉహించు కుంటే వారికి మురికి కూపంలా మారిన కాలువలు తప్ప మరేమి అగుపించట్లేదు. కాలువలో పూడిక నిండిపోవడంతో కాలువలో పారే నీరు రోడ్లుపై ప్రవహించి, దుర్గంధం వెదజల్లడంతోపాటు దోమలు బెడద కూడా ఎక్కువైంది. దీంతో రోగాలు ప్రభలే అవకాశాలు కూడా ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టించు కోకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు.

ఎన్ని సార్లు పురప్రజలు మున్సిపల్ కమీషనర్కు విన్నవించుకున్నా పిఠాపురం మున్సిపాల్టీ స్వచ్ఛతలో మొదటిస్థానంలో ఉందని స్వంత డప్పు కొట్టుకోవడం తప్ప ఆచరణలో చేసిందేమి లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి కాలువలో పూడికతీత తీయాలని ప్రజలు కోరుతున్నారు.

# కేశనకుర్తి శివ కుటుంబానికి చంద్రన్నభీమా అందచేత



విశాఖపట్నం : సింహాచలం 72 వ వార్డు పరిది విజినిగిరిపాలెంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కేశనకుర్తి కుటుంబానికీ స్థానిక టిడిపి నాయకులు కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రెశిడెంట్ కర్రి స్వామి 72 వ వార్డు ప్రెశిడెంట్ పి వి నరసింహం మృతుని కుటుంబాన్ని పరా మర్శించి చంద్రన్న భీమా పథకం తక్షణ సాయం క్రింద 5 వేల రూపాయలను మృతుని భార్య స్వర్ణమని గారికి అందజేశారు మిగతా మొత్తం 1 ,95,000 రూ లను మృతుని భార్య అకౌంట్లో 10 రోజుల్లో జమ అవుతుందని నాయకులు తెలిపారు వీరితో పాటుగా జన్మభూమి కమిటీ సభ్యులు నర వల అప్పారావు విజినిగిరికృష్ణ వేణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీతో గృహనిర్మాణము వేగవంతము చేయాలి

## ఆర్.డి.వో ఎల్.రఘుబాబు వెల్లడి



కాకినాడ: ఉపాధి హామీతో గృహనిర్మాణము వేగవంతము చేయుటకు గాను కాకినాడ ఆర్.డి.వో ఎల్.రఘుబాబు అధ్యక్షతన ఈ రోజు ఉదయము ఉపాధి హామీ మరియు ఎన్.టి.ఆర్.గృహ నిర్మాణముపై సమావేశము ఏర్పాటు చేయడమైనది. సదరు సమావేశములో ఆర్.డి.వో రఘుబాబు మడ్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకము ద్వారా కార్మిక పనిదినములకు సంబంధించి ప్రభుత్వ లక్ష్యం 90 రోజులకు గాను గృహ నిర్మాణము కొరకు ప్రతిపాదించిన విధముగా గృహనిర్మాణమునకు సంబంధించి బిల్డింగ్ లెవెల్, రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్ ప్రతిపాదనలును సిద్దం చేయాలని అదేవిధముగా కార్మిక పనిదినములకు సంబంధించి ప్రతి గ్రామము నందు ఉపాధి పనుల ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఉపాధి హామీ సరాసరి వేతనము 205/- తక్కువ కాకుండా చూడాలని ముఖ్యముగా ఎన్.టి.ఆర్.హౌసింగ్ కు సంబంధించి ఉపాధి హామీ పథకము ద్వారా 55,000/- లు, అదేవిధముగా ఎన్.టి.ఆర్.గ్రామీణ్ పథకము ద్వారా 58,260/- అందజేయబడుచున్నందున గృహనిర్మాణ పనులు వేగవంతము చేయాలని అదేవిధముగా ఉపాధి హామీ పథకమునకు సంబంధించి నీటి గుంతలు, పుంత కాలువ పనులు, ఉద్యానవన శాఖ పనులు వేగవంతము చేసి ఈ నెలాకరు నాటికి ఉపాధి హామీ పనుల లక్ష్యం పూర్తి చేయాలని ఆర్.డి.వో ఎల్.రఘుబాబు ఆదేశించియున్నారు. ఈ యొక్క సమావేశములో ఈ.ఈ.హౌసింగ్ అధిమూలం సుబ్రహ్మణ్యం, హౌసింగ్ డి.ఈ. లు కె.నాగులక్ష్మి, నరసింహమూర్తి మరియు ఉపాధి హామీ ఎ.పి.డి. లు ఎస్.బుల్లిబాబు, ఆర్.రంగనాయకులు కాకినాడ డివిజన్ నందలి ఉపాధి హామీ ఎ.పి.ఓ లు మరియు హౌసింగ్ ఎ.ఈ. లు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయ స్వామి

# విగ్రహా ప్రతిష్టా మహోత్సవం

**- 10 వేల మందికి అన్నసమారాధన**

**- ముఖ్య అతిధిలుగా ఎంపీ అవంతి, పరుచూరి భాస్కరరావు**



అనకాపల్లి : కశింకోట మండలంలో చింతలపాలెం పంచాయితీ నర్సింగబిల్లిలో బుదిరెడ్డి చిన్న మాలతి దంపతుల 15 లక్షలతో 18 అడుగుల అభయాంజనేయ విగ్రహాన్ని ఏర్పాటుచేసారు. ఈ విగ్రహాన్ని గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా వేదపండితుల మంత్రోశ్చరణ మద్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం విఘ్నేశ్వర పూజ, భగవత్ పున్యవహాసం, రుత్విక్ వరుణ, రక్షా సూత్రధారణ, దీక్షధారణ అగ్ని మదనం, అగ్ని ప్రతిష్టాపన, హెూమాలు జలధినావనము మొదలగు పేరుతో ప్రత్యేక పూజలు జరిగాయి.

వేణుగోపాలస్వామి వ్యవస్థాపక చైర్మన్ రాజేటి రామా చార్యులు మారుతి విద్యాపీటం పండితులు రాజేటి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అలాగే మద్యాహ్నం 12 గంటలకు బారీ అన్నసమారాధన నిర్వహించారు. సుమారు 10 వేల మందికి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని, ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రముఖ పారిశ్రామిక వేత్త పరుచూరి భాస్కరరావు హాజరై స్వామివారిని దర్శించు కున్నారు. అలాగే, ఆర్ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణరావు, మల సాల కుమార్‌రాజా, ఎమ్మెల్యే పీలా సతీమణి, విజయలక్ష్మి, ఎంపిపి పంచ దార్ల లక్ష్మి మలసాల కిషోర్, మండలంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# నీటి తొట్టెల నిధుల మంజూరు

రోలుగుంట : పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రైతులకు నీటి తొట్టెలు, పశువుల వసతి గృహాలకు నిధులు మంజూరు చేయనున్నట్లు మండల పశువైద్యాధికారి అనిల్ కుమార్ తెలిపారు. కొంతలం, రోలుగుంట, బుచ్చింపేట, కుసర్లపూడి గ్రామాల్లోని పశువైద్య కేంద్రాల పరిధిలో ఉచిత గర్భదారణ శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. వేసవిలో పశువుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గోకులం పథకం ద్వారా గ్రామాల కూడలి మాదిరిగా నాలుగు మార్గాల నుంచి వచ్చే పశువుల ఒక చోట కలిసే అనువైన కూడలిని గుర్తించి నీటి తొట్టెలు నిర్మిస్తామని చెప్పారు. అలాగే వాటికి వసతి కల్పించే గృహాలకు కూడా నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

## వైఎస్సార్ సీపీలో చేరిన వసంత కృష్ణప్రసాద్



విజయవాడ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ఊపుందుకున్నాయి. రాష్ట్రం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పోరాటాలు, ప్రజల సంక్షేమం కోసం పడుతున్న తపన చూసి పలువురు నేతలు ఆకర్షితులవుతున్నారు. ఈ క్రమంలో కృష్ణా జిల్లా మైలవరానికి చెందిన టీడీపీ నేత, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావుతో పాటు ఆయన కుమారుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వసంత కృష్ణప్రసాద్ గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. జిల్లాలోని కైకలూరు నియోజకవర్గంలో ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న వైఎస్ జగన్ సమక్షంలో వసంత కృష్ణప్రసాద్ సహా వందలాది మంది కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ జగన్ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని బలోపేతం చేయడానికి వైఎస్ జగన్ నాయకత్వంలో పనిచేస్తామని వసంత నాగేశ్వరరావు, కృష్ణప్రసాద్ ఈ సందర్భంగా చెప్పారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని కృష్ణప్రసాద్ అన్నారు. అధికారంలోని వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయని వసంత నాగేశ్వరరావు అన్నారు.

# ఆ సంస్థలకు నోటీసులిచ్చాం : నారాయణ



అమరావతి: జగ్జీవన్‌రాం స్మృతివనానికి 10 ఎకరాలు, ఆర్మీకి 4 ఎకరాలు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. సీఆర్డీఏపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సందర్భంగా కేబినెట్ సబ్‌కమిటీ పలు నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటి వరకు 65 సంస్థలకు 1312 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు. 65 సంస్థల్లో 7 సంస్థలు మాత్రమే నిర్మాణాలు చేపట్టాయని స్పష్టం చేశారు. పనులు ప్రారంభించని ప్రైవేట్ సంస్థలకు నోటీసులు ఇచ్చామన్నారు. 8 సంస్థలకు 56 ఎకరాలు కేటాయింపులు చేసినట్లు వెల్లడించారు. విట్, ఎస్ఆర్ఎం, మాతా అమృతమయి లాంటి సంస్థలకు మరో 100 ఎకరాల చొప్పున కేటాయించాలని కేబినెట్‌కు ప్రతిపాదించామన్నారు. చంద్ర రాజేశ్వరరావు ట్రస్ట్‌కు 3 ఎకరాలు, ఇషా ఫౌండేషన్‌కు 10 ఎకరాలు కేటాయించనున్నట్లు నారాయణ తెలిపారు.

## జివియంసి పరిధిలో వీధి చిరు వ్యాపారులకొరకు 11 వెండింగ్ జోన్లు ఏర్పాటు

**- కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం :- జివియంసి పరిధిలో వీధి చిరువ్యాపారుల కొరకు పదకొండు వెండింగ్ జోన్లు గుర్తించి ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీధి చిరు వ్యాపారస్తుల జోన్లు గా గుర్తించుటకు ప్రజలకు అభ్యంతరముగాని, సలహాలు గానీ ప్రకటన వెలువడిన వారం రోజులలో (7 రోజులు) తెలియజేయవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు. ప్రతి జోన్‌లో ఒకటి /రెండు వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**జోన్ల వారీగా వెండింగ్ జోన్స్ వివరాలు :-**

ఒకటవజోన్ రెండవ డివిజన్‌లో హనుమంతువాక జంక్షన్ నుండి ఆరిలోవకు వెళ్ళే రహదారిలో తోటగరువు జంక్షన్ చినగదిలి, 5వ డివిజన్‌కు చెందిన యమహా షోరూం దగ్గర మిధిలాపురి 100'-0'' వుడా కాలనీ రోడ్డు నందు మధురవాడ, 5వ డివిజన్ లోనే పాతహైవే రోడ్డు మార్జిన్ నందు సర్వేనంబర్.169/6సి మధురవాడ చంద్రం పాలెం గ్రామం నందు ప్రతిపాదించారు.

రెండవజోన్ 11వ డివిజన్ సీతమ్మధార లోని యస్.ఎఫ్.యస్ స్కూలు ప్రక్కనున్న రోడ్డు మార్జిన్ నందు మూడవ జోన్ 26వ డివిజన్ జివియంసి ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా మెయిన్ రోడ్ ప్రసాద్ గార్డెన్స్, నాలుగవ జోన్ 39వ డివిజన్ మాధవధార లోని ఈస్ట్‌పార్క్ దగ్గర, ఐదవ జోన్ 61 వ డివిజన్ గాజువాక జోనల్ కార్యాలయము మరియు తహసీల్దార్ కార్యాలయానికి మధ్యలో నున్న ఖాళీ స్థలం, ఐదవ జోన్ 52వ డివిజన్ వుడా 130 ఫీట్ రోడ్డు నందుగల రోడ్డు మధ్య ఖాళీస్థలం, ఐదవజోన్ 63వ డివిజన్ సుధా హెూటల్ వెనుక వైపు నున్న రోడ్డు మార్జిన్ నందు, ఆరవ జోన్ 67వ డివిజన్ వెటర్నరీ హాస్పిటల్, బాజీ జంక్షన్ సంత మార్కెట్ స్థలములో, అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర నెహ్రూ చౌక్ ఎదురుగా గల ఖాళీ స్థలం నందు వీధి చిరు వ్యాపారస్తుల జోన్లుగా గుర్తించారు.

## బి..పాజిటీవ్...ఇది మా కళాశాల ఆబ్జెక్టివ్

విజయనగరం : నిజమే! అందరూ ఒకలా వుండరు. అందుకే వారిని పాజిటీవ్‌గా ఆలోచించాలా చేయాలన్నదే లక్ష్యం. ఎక్కువ స్కోరింగ్ కోసం కాదు మా తాపత్రయం..ఎక్కువ ఆదరణ..మంచి గుర్తింపు... అది రావాలంటే మేం ఎదో అద్భుతం చేయాలని అనుకోవటంలేదు. మా విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని ప్రయత్నిస్తాం. ఇంకా పెద్ద ఎష్టాబ్లిష్డ్ కళాశాలగా చెప్పుకోనక్కర్లేదు. కానీ, నెలకొల్పిన తక్కువ సంవత్సరాల్లో అనుకున్న విజయాన్ని మా విద్యార్థినులు తేగలిగారు. దానికి కారణం ఫేకల్టీతో పాటు క్రమశిక్షణ. అంటున్నారు. శ్రీనివాస మహిళా కళాశాల వ్యవస్థాపకులు

ఉప్పలపాటి సీతారామరాజు. 2016-17లో 114 మంది విద్యార్థినులు పరీక్షలు రాస్తే 95 మందికి మంచి రాంకింగ్ వచ్చింది. అంటే 84 శాతం సాధించాం. అందులో 11 మంది 90 శాతం మార్కులు సాధించిన వారే!. ఎం.పి.సి, ఎంపి.సి.ఎస్.ఎం.సి.సి.ఎస్‌లలో మొదటి స్థానం 9.36 పి.సురేఖ అనే విద్యార్థిని సాధించగా.. కె.గౌతమి 9.23లో రెండవ స్థానంలో నిలిచింది. ఇవి లెక్కలు కోసం మిగతా కళాశాలల కేరియర్‌స చెప్పడం మాకు ఇష్టం ఉండదు. కానీ, విద్యార్థులలో ఉన్న పటిమ...దీక్ష.....వారి పట్టుదల పెరగాలనే. అంతేకానీ, ఎవరినో గోల్ చేసుకోము. విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా రాణించాలి. వారి లక్ష్యం విలువలతో కూడిన విద్యగా ఉండి చదువుకునే దిశగా ఉండాలి. బేషజాలు..ప్రచారాలు కావు. ఎంత స్కోర్ వచ్చినా, ఎంతమంది ఆ స్థాయిలో బయటప్రపంచంలో వారి మేధస్సును పటిష్టపర్చుకున్నారని రుజువు చేసుకోగలరు? అందుకే ప్రాక్టికాలిటీ మా మోటీవ్ అన్నారు.

# డ్రెయిన్లు, మేన్‌హెూల్స్ పరిశుభ్రంగా ఉంచండి

కమిషనర్ హరినారాయణన్




విశాఖపట్నం :- జివియంసి 10వ వార్డు కె.ఆర్.యం కాలనీలో డ్రెయిన్లు, మేన్ హెూల్స్ ను తెరచి పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో గురువారం ఆయన కె.ఆర్.యం కాలనీలో గెడ్డలు, కాలువలు, మేన్‌హెూల్స్ పూడుకు పోవడంతో వాటిని పరిశుభ్ర పరచడం ద్వారా వర్షం నీరు, మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచు మేనేహెూల్స్ తెరచి పూడిక తీసేలా చూడాలని సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్‌ను ఆదేశించారు. డ్రెయిన్లు గెడ్డలులో పూడుకు పోయిన ప్లాస్టిక్, ధర్మాకోల్ తొలగించాలని పేర్కొన్నారు. తెలిసో, తెలియకో ప్రజలు కాలువలలో వేస్తున్న ప్లాస్టిక్, ధర్మాకోల్ వలన ఇబ్బందులు వారే ఎదుర్కోంటున్నందున ప్రజలు అప్రమత్తమై కాలువలలో చెత్తను, ప్లాస్టిక్‌ను వేయరాదని తెలిపారు.

ప్రజలలో మార్పు రావాలి, మార్పు కావాలని అభిప్రాయపడ్డారు. పరిశుభ్రత ప్రజల చేతులలోనే ఉందని, వారి సహకారంతోనే స్వచ్ఛ విశాఖ సాకారమవుతుందని వెల్లడించారు.

పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, ఇ.ఇ వెంకటి, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, డి.ఇ లు పద్మజ, శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, జేడీఎస్‌ల మధ్య ఒప్పందం కుదిరిందా?




కర్ణాటక : ఒకవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడింది. ఎల్లుండి (శనివారం) పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో కర్ణాటక రాజకీయాలు మరింత ఆసక్తిదాయకంగా మారాయి. ఎలాగూ హంగ్ తరహా పరిస్థితులు తప్పవని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎవరు ఎవరితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారనేది అత్యంత ఆసక్తిదాయకమైన అంశం అవుతోంది. ఈ నేపథ్యంలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఇందులో ముఖ్యమైనది బీజేపీ, జేడీఎస్‌లు కలిసి కర్ణాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఒప్పందానికి వచ్చాయనేది. ఇది వరకూ ఒకసారి ఈ రెండు పార్టీలూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే అప్పట్లో జేడీఎస్ నేత కుమారస్వామి బీజేపీకి గట్టి ఝలక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి సీటును ఇరు పార్టీలూ 20-20 నెలల పాటు పంచుకోగా.. తన టర్మ్ పూర్తి కాగానే బీజేపీకి హ్యాండిచ్చారు కుమారస్వామి.

ఆ చేదు అనుభవం ఉన్నా, మరోసారి జేడీఎస్‌తో చేతులు కలపడానికే బీజేపీకి ముందుకు వెళ్తోందని అంటున్నారు. ఇప్పుడు అంతకు మించిన మార్గం లేదని కమలనాథులు అనుకుంటున్నారట. కర్ణాటక సీఎం పదవిని బీజేపీ నేతకే ఇవ్వాలనే షరతుతో జేడీఎస్‌తో బీజేపీ చేతులు కలపనుందని అక్కడి రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

ఇందుకు ప్రతిగా జేడీఎస్‌కు ఉపముఖ్యమంత్రి పదవిని ఇవ్వనుందట బీజేపీ. అలాగే జేడీఎస్ నేత కుమారస్వామికి కేంద్రంలో మంత్రి పదవిని కూడా ఇవ్వనున్నారట. దేవేగౌడ కుమారుల్లో ఒకరైన రేవణ్ణకు ఉపముఖ్యమంత్రి పదవి, కుమారస్వామికి కేంద్రమంత్రి పదవిని ఇస్తామని బీజేపీ ప్రతిపాదించినట్టుగా తెలుస్తోంది. సీఎం సీటును మాత్రం బీజేపీకి వదలాలి అనేది కమలనాథుల ప్రతిపాదన అని సమాచారం. దీనికి జేడీఎస్ కూడా సమ్మతించిందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా ప్రచారం మాత్రమే. ఈ ప్రచారంపై బీజేపీ, జేడీఎస్ నేతలెవరూ స్పందించడం లేదు. సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు ఆ పార్టీల నేతలు.

## హైదరాబాద్‌లో పట్టపగలే దారుణం...

హైదరాబాద్: నగరంలో పట్టపగలే దారుణం చోటు చేసుకుంది. పంజాగుట్టలో బ్యాంకు నుంచి ఓ వ్యక్తి డబ్బు డ్రా చేసుకుని వెళ్తున్న విషయాన్ని గమనించిన దొంగలు ఆ వ్యక్తి నుంచి బ్యాగ్ లాక్కుని పారిపోయారు. ఈ హఠాత్ పరిణామానికి గురైన వ్యక్తి తేరుకుని పంజాగుట్ట పోలీసులకు పిర్యాదు చేశాడు. బ్యాగులో రూ.2 లక్షలు ఉన్నాయని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి

కృష్ణా: పెనుగంచిప్రోలు మండలం తోటచర్లలో ఘోరం జరిగింది. హైవే పక్కన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మృతుడు జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి గోపిగా గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. రోడ్డు ప్రమాదంలో కానీ.. వడదెబ్బతో కానీ చనిపోయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బరితెగించిన మరో కామాంధుడు

అనంతపురం: ఏపీలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. అత్యాచార నిందితులను కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వం హెచ్చరించినా మృగాళ్లు మాత్రం లెక్కచేయడం లేదు. తీవ్ర సంచలనం రేపిన దాచేపల్లి సంఘటనను తెలుగు ప్రజలు మరిచిపోకముందే అనంతపురం జిల్లాలో మరో కామాంధుడు బరితెగించాడు. ముక్కుపచ్చలారని 8 ఏళ్ల బాలికపై వ్యక్తి అత్యాచారయత్నానికి తెగబడ్డాడు. బాధితురాలి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆగ్రహించిన తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

**జివియంసి 49వ వార్డులో**

# ఘనంగా అన్నసమారాధన



గాజువాక: జీవీయంసీ 49వ వార్డు త్రినాధపురంలో హనుమాన్ జయంతి సంధర్భంగా గ్రామకమిటీ కమిటీ ఆద్వర్యంలో గురువారం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, జీవీయంసీ 49వవార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత హనుమాన్ జయంతి సంద ర్భంగా శ్రీశ్రీశ్రీ అభయాం జినేయస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని అన్నారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని, తద్వారా బావి తరాలవారికి మన సంస్కృతి, సాంప్రదాయాల విలువలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రినాధపురం కాలనీ అధ్యక్షులు దుపాన రామారావు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## హనుమంతుని పూజిస్తే సకల పాపాలు హరిస్తాయి ..

## భక్తిభావంతో అందరూ మెలగాలి

## చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు



సబ్బవరం : మండలంలోని చాలా గ్రామాల్లో హనుమంతుని జయంతి ఉత్సవాలు జరిగాయి. హనుమంతుని పూజిస్తే సలక పాపాలు హరిస్తాయని చొక్కాకుల వెంకటరావు పేర్కొన్నారు.


రావలమ్మపాలెం గ్రామంలో గురువారం హనుమంతుని జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా చొక్కాకుల వెంకటరావు పాల్గొన్నారు. ఆంజనేయుని గుడిలో చొక్కాకుల వెంకటరావు దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ భక్తిభావంతో అందరూ మెలగాలని, హనుమంతుని పూజిస్తే సకల పాపాలు హరిస్తాయని అన్నారు. ఆంజనేయునికి భక్తితో సింధూరం, తమలపాకులతో పూజించాలన్నారు. భక్తిభావం పెరిగినప్పుడు అందరూ సుఖ సంతోషాలతో వుంటారని, అప్పుడే దేశం సుభిక్షంగా వుంటుందన్నారు. ఆంజనేయుని గుడి వద్ద భక్తులకు విరివిగా ప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ వితరణ జరిగింది.

మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొక్కాకుల గోవింద్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలునాయుడు, నారాయణమూర్తి, సబ్బవరపు దేముడు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ శ్రీ శారదాపీఠంలో ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

- స్త్రీలపై అత్యాచారాల వలన భారతదేశం ఔన్నత్యం దిగజారుస్తున్నారు
- చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయస్థానాలదే
- ఇతిహాసాలకన్నా ధర్మశాస్త్రాలపై అవగాహన కల్పించాలి
- విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



పెందుర్తి : అభయాంజనేయ స్వామి బ్రహ్మచర్యముతో అనేక శాస్త్రాలను కఠోర దీక్షతో అభ్యసించి ఎంతో జ్ఞానాన్ని సముపార్జన చేశారని శ్రీ విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. గురువారం హనుమజ్జయంతి సందర్భంగా పీఠప్రాంగణంలో గల18 అడుగుల ఏకశిలా విగ్రహమైన దాసాంజనేయ స్వామికి విశేషంగా పేద పండితులచే అభిషేకాది కార్యక్రమాలు నిర్వహింపజేశారు. రుద్రావతారు డైన ఆంజనేయ స్వామికి శ్రీ రుద్రనమక, చమక, పురుషసూక్త సహిత మన్యుసూక్తములతో మహాస్నపనం జరిగింది. అనంతరం 16 కేజీల వెండి ఆభరణములతో ఆంజనేయస్వామికి అలంకరించి విశేష హోమములు గావించారు.

తమలపాకులు, సింధుర అర్చనలు గావించారు. అంజనేయ స్వామిని చూసి దాస ప్రభావాన్ని గురించి తెలుసుకోవాలన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక భావన సన్నగిల్లి చిన్న, పెద్ద తేడా లేకుండా స్త్రీలపై అఘాయిత్యం చేయడం సిగ్గుచేటన్నారు. మానవతా విలువలను దిగజార్చే సంఘటనలన్నారు. దీనివలన నిరక్షరాస్యత మరియు పురాణేతి హాసాలపై అవగాహన లేకపోతోందన్నారు. మన పురాణేతిహాసాల్లో చాలా విషయాలు నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు.

అందువలన ఉపన్యా సకులు బ్రహ్మచర్యము, గృహస్థాశ్రమము మరియు వానప్రస్థము వంటి విషయాలపై ప్రజలకు అవగ హన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు.

స్త్రీని భారత దేశంలో పూజించవల సిందిపోయి హింసలు, మానభంగాలు ఇత్యాదులు జరగడం వలననే సభ్య సమాజంలో స్త్రీలను చులకనభావంతో చూస్తున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు.

ఈ కార్యక్రమాలు బాలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరుపబడ్డాయి. ఈ ఉత్సవంలో పీఠం ట్రస్టీ లింగం శరత్‌బాబు, నగరానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# జీసీసీని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## నూతన సీఎండిగా బాధ్యతలు చేపట్టిన బాబురావు నాయుడు



విశాఖపట్నం : కొన్ని చోట్ల అభివృద్ధి కుంటుపడిన బాటలో నడుస్తున్న జీసీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేయగలనని నూతన సీఎండీగా బాధ్యతలు నిర్వహించిన బాబూరావు నాయుడు స్పష్టం చేశారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ జిసిసి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీసీసీ ఉత్పత్తుల పట్ల గిరిజనులకు సరియైన అవగాహన కల్పించి వారికి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. గిరిజనులు, ఎన్‌జివోలు, స్థానిక నాయకలతో సమావేశం నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి సూచనలు చేస్తానన్నారు. ఎక్కువగా ఫీల్డ్ వర్క్ చేసి వారి సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. అభివృద్ధి పథంలో నడుపుస్తున్న జీసీసీ అభివృద్ధి ఫలాలు అందుకోవాలని, లేదంటే జీసీసీలో గిరిపుత్రులు అభివృద్ధికి దూరమౌతారని అన్నారు.



# హనుమంతుని బుద్ధిని, శక్తిని గ్రహించాలి

## మాధవధారలో ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు





మాధవధార : హనుమాన్ జయంతి సందర్భంగా మాధవధారలో గల శ్రీ అభయ అంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని అభయ అంజనేయ స్వామి పంచామృత అభిషేకములు, పాలాభిషేకములు, విశేవ హోమాలు నిర్వహించారు. విశష వేషధారణలతో భక్తులు ప్రజలను అకట్టుకున్నారు. ఈ సందర్భంగా 4000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సనపల చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి యేడాది హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుండే భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవధార గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కశ్మీరుకు స్వాతంత్ర్యం ఎన్నటికీ రాదు

న్యూఢిల్లీ : సైన్యంతో పోరాడటం మీ వల్ల కాదు, కశ్మీరుకు స్వాతంత్ర్యం ఎన్నటికీ రాదు అని కశ్మీరు యువతకు భారత సైన్యాధ్యక్షుడు జనరల్ బిపిన్ రావత్ గట్టిగా చెప్పారు. కొందరు కశ్మీరు యువత తుపాకులను పట్టుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక సందేశాన్ని పంపించారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కశ్మీరుకు స్వాతంత్ర్యం సాధ్యం కాదని కశ్మీరీ యువతకు చెప్పాలనుకుంటున్నానని తెలిపారు. అనవసరంగా ఎవరి వెంటో పడి వెళ్ళవద్దని హితవు పలికారు. మీరు తుపాకులు ఎందుకు పట్టుకుంటున్నారు? స్వాతంత్ర్యం కావాలనేవారితోనూ, దేశాన్ని విభజించాలనుకునేవారితోనూ మేం నిరంతరం పోరాడతాం.




# తెదేపా మహానాడు ఏర్పాట్లు షురూ!

## - సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న వేడుక - కానూరు సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో భూమిపూజ

విజయవాడ: తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభ మయ్యాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న వేడుక కావటంతో కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. విజయవాడ పరిసరాల్లో ఎన్టీఆర్ హయాంలో మూడు మహా నాడులు జరగ్గా.... చంద్రబాబు హయాంలో జరుగుతున్న తొలి మహానాడు ఇదే కావడం విశేషం. కానూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో పార్టీ ముఖ్య నేతలు గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి మహానాడు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కళా వెంకట్రావు మహానాడు ఏర్పాట్లకు భూమిపూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్రతో పాటు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, బోడె ప్రసాద్, ఎమ్మెల్సీలు టీడీ జనార్ధన్, బుద్ధా వెంకన్న, రాజేంద్రప్రసాద్, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ విభాగాల నేతలు పాల్గొన్నారు. మొత్తం 2లక్షల చదరపు అడుగుల ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో ప్రధాన స్టేజీ 60అడుగుల పొడువు 120 అడుగుల వెడల్పుతో మొత్తం 250 మంది అశీనులయ్యేలా ఏర్పాటు చేస్తున్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com